
Email : telanganaveenaofficial@gmail.com
Title Code : 12280
# తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..




epaper.telanganaveena.com | హైదరాబాద్ | సంపుటి : 1 సంచిక : 184 | గురువారం, మార్చి 14 2024 | పేజీలు - 8 | వెల : 3 రూ/..

## మహిళా ఓట్లే లక్ష్యంగా
# వరాల వర్షం

### నారీ న్యాయ్ గ్యారెంటీని ప్రకటించిన కాంగ్రెస్ - పేద మహిళలకు ఏటా లక్ష రూపాయల బదిలీ

**న్యూఢిల్లీ తెలంగాణ వీణ :** మహిళా ఓట్లే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ వరాల వర్షం కురిపించింది. స్త్రీల సంక్షేమమే లక్ష్యంగా నారీ న్యాయ్ గ్యారెంటీని ప్రకటించింది. లోక్‌సభ ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ ఓటర్లను ఆకట్టుకునేందుకు కాంగ్రెస్ పార్టీ హామీల వర్షం కురిపిస్తోంది. తాజాగా మహిళలకు ప్రత్యేకంగా ఐదు గ్యారెంటీలను ప్రకటించింది. పేద కుటుంబాల్లోని మహిళలకు ఏటా రూ.లక్ష నగదును బదిలీ చేయనున్నట్లు వెల్లడించింది. దీంతోపాటు కేంద్ర ప్రభుత్వ విభాగాల్లో కొత్తగా చేపట్టే నియామకాల్లో నారీమణులకు 50శాతం కోటా ఇవ్వనున్నట్లు తెలిపింది .ఈ పథకాల ద్వారా ఏటా పేద కుటుంబాలకు చెందిన మహిళలకు రూ.1 లక్ష ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చింది. మహాలక్ష్మి, ఆధి ఆబది పూరా హక్, శక్తి కా సమ్మాన్, అధికార్ మైత్రి, సావిత్రీబాయి పూలే హాస్టల్ వంటి ఐదు గ్యారెంటీలు ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వ స్థాయిలో జరిగే కొత్త రిక్రూట్‌మెంట్లలో సగానికిపైగా మహిళలకు ‡ుజర్వేషన్లు కల్పిస్తామని



హామీ ఇచ్చింది. ఈ మేరకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వివరాలు వెల్లడించారు.

అంగన్‌వాడీలు, ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికుల నెలవారీ ఆదాయానికి కేంద్ర ప్రభుత్వ సహకారం రెట్టింపు చేయనున్నారు. మహిళలకు వారి హక్కులపై అవగాహనతో పాటు సాధికారత కల్పించేందుకు ప్రతి పంచాయతీలో ఒక పారాలీగల్ ప్రొఫెషనల్‌ను నియమించనుంది. శ్రామిక మహిళలకు సురక్షితమైన ఆవాసం కల్పించేందుకు జిల్లా ప్రధాన కార్యాలయంలో పనిచేసే మహిళలకు ఒక హాస్టల్‌ను నిర్మించనుంది.

'నారీ న్యాయ్' పేరుతో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఈ హామీని ప్రకటించారు. అటు మహారాష్ట్రలో 'భారత్ జోడో న్యాయ్‌యాత్ర'లో ఉన్న రాహుల్ గాంధీ కూడా ఈ గ్యారెంటీకి సంబంధించిన వివరాలను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఇందులో మొత్తం ఐదు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రకటించింది.

# ఇకనుంచి వాహన రిజిస్ట్రేషన్‌లలో టిజి

### - కేంద్ర ఉపరితల రవాణాశాఖ నోటిఫికేషన్ జారీ




**న్యూఢిల్లీతెలంగాణ వీణ :** వాహనాల రిజిస్ట్రేషన్ ప్లేట్ లపై తెలంగాణ ప్రభుత్వం తన పంతం నెగ్గించుకుంది. రాష్ట్ర వాహనాల రిజిస్ట్రేష న్ ప్లేట్లను టీఎస్ నుండి టీజీకి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ మేరకు కేంద్ర ఉపరితల రవాణా శాఖ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ విషయాన్ని ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి డా.మల్లు రవి కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది.తెలంగాణలో ఏర్పాటైన ప్రభుత్వం మార్చాలని నిర్ణయించడం తెలిసిందే. గత కేబినెట్ భేటీలో తెలంగాణ స్టేట్ బదులుగా తెలంగాణ గవర్నమెంట్ అని మార్చాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయి ంచార. దీంతో టీఎస్ అని ఉన్న వాహనాలు, ఇతర సంస్థల పేర్లు టీజీ అని మారుస్తారా అనే సందేహాలు వ్యక్తమయ్యాయి.

ప్రస్తుతం ఉన్న టీఎస్ నెంబర్ ప్లేట్లను మార్చుకోవాల్సిన అవసరం లేదని.. కొత్తగా కొనుగోలు చేసిన వాహనా లకే నెంబర్ ప్లేట్లను ఇలా రిజిస్టర్ చేస్తారని సైతం ప్రచారం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం కోరినట్లుగానే రాష్ట్ర రిజిస్ట్రేషన్ కోడ్‌ను టిఎస్ నుంచి 'టిజిగా మార్పు చేస్తూ కేంద్ర రవాణాశాఖ గెజిట్ నోటిఫికేషన్ మంగళవారం రాత్రి విడుదల చేసింది.

## దేశ ప్రాధాన్యాలు గుర్తించడంలో
# కాంగ్రెస్ విఫలం

### సెమీకండక్టర్ ప్లాంట్‌లకు ప్రధాని మోడీ శంకుస్థాపన

**న్యూఢిల్లీ తెలంగాణ వీణ :** దేశ భవిష్యత్తు అవసరాలు, ప్రాధాన్యాలను గుర్తించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ప్రధాని మోదీ విమర్శి ంచారు. అందువల్లే దేశంలో సెమీకండక్టర్ తయారీ పరిశ్రమలు నెలకొ ల్పడంలో జాప్యం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో ఈ రంగంలో భారత్ ప్రపంచంలోనే అగ్రగామిగా నిలుస్తుందన్నారు. బుధవారం రూ.1.25 లక్షల కోట్లు విలువైన సెమీకండక్టర్ ప్లాంట్‌లకు ప్రధాని మోడీ వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. ఇందులోభాగంగా గుజరాత్‌లో రెండు, అస్సాంలో ఒకటి ఏర్పాటు కానున్నాయి. తొలిసారిగా 1960లో సెమీ కండక్టర్ల తయారీ కోసం భారత్ కలలు కన్నది. అప్పటినుంచి దేశాన్ని పాలించిన ప్రభుత్వాలు వాటి ప్రాధాన్యాన్ని గుర్తించలేకపోయాయి. భవిష్యత్తు అవసరాలకు తగినట్లు పెట్టుబడులు పెట్టలేకపోవడంతో ఈ రంగంలో భారత్ చాలా వెనకబడింది. కానీ, మా ప్రభుత్వం అభివృద్ధి చెందిన దేశాలతో సమానంగా సెమీకండక్టర్ల తయారీకి సిద్ధమైంది. ప్రపంచవ్యాప్తంగా కొన్ని దేశాలు మాత్రమే వీటిని తయారుచేస్తున్నాయి. 21వ శతాబ్దం సాంకేతికత ఆధారంగా పనిచేస్తుంది. ఎలక్ట్రానిక్ చిప్ లేని



గ్యాజెట్స్‌ను ఊహించడం కష్టం. మేడిన్ ఇన్ ఇండియా, డిజైన్ ఇన్ ఇండియా చిప్ ఎంతో దూరంలో లేదు. ఇతరులపై ఆధారపడకుండా భారత్ స్వయంసమృద్ధిగా ఎదగడంలో ఇది కీలకపాత్ర పోషిస్తుందని ప్రధాని తెలిపారు. భాజపా అధికారంలోకి వచ్చాక.. రక్షణ, బీమా, టెలికాం రంగంలో ఎఫ్‌డీఐలను ఆకర్షించేందుకు సరళతరమైన విధివిధానాలు రూపొందించినట్లు ప్రధాని తెలిపారు.

## కెసిఆర్ అత్యాశకు
# కాళేశ్వరం బలి

### మంత్రి పొంగులేటి



**హైదరాబాద్, :** ఒక పన్ను పాడైతే మిగతా అన్ని పళ్లు పీకేసుకుంటామా? ఎన్నికల్లో ప్రజలు అత్యాశకు పోయారా? ముఖ్యమంత్రి భాషపై కరీంనగర్ సభలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు తప్పు అని తెలంగాణ పౌర సంబం ధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బుధ వారం అన్నారు. కేసీఆర్ చెప్పినట్లుగా పాడైంది పన్ను అయితే బాగుండేదని పొంగులేటి శ్రీనివాస్ అన్నారు. కానీ కేసిఆర్ అవినీతికి బలైంది కాళేశ్వరా నికి వెన్నెముకలాంటి మేడిగడ్డ అని అన్నారు.

## సమాజం ఛీత్కరించినా
# కెసిఆర్‌కు బుద్ధిరాలే

### మండిపడ్డ బిజెపి ఎంపి బండి సంజయ్



**కరీంనగ తెలంగాణ వీణ :** కేసీఆర్ ను తెలంగాణ సమాజం ఛీత్కరించిన బుద్ధిరాలేదని బీజేపీ ఎంపీ బండి సంజయ్ విమర్శించారు. పచ్చి అబద్దాలు, అభూతకల్పనలతో మళ్లీ ప్రజ లను నమ్మించే యత్నం చేస్తున్నారని మండిప డ్డారు. కరీంనగర్ కదనభేరి సభలోకేసీఆర్ మాట్లాడిన వ్యాఖ్యలకు సంజయ్ కౌంటర్ ఇచ్చారు. కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బండి సంజయ్ మాట్లాడారు. కేంద్రం నిధులు ఇచ్చినా బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ మ్యాచింగ్ గ్రాంట్ ఎందుకు ఇవ్వలేదని బిజెపి ఎంపి బండి సంజయ్ ప్రశ్నించారు. కేంద్రం నిధులను కెసిఆర్ ఇతర కార్యక్రమాలకు మళ్లించారని, నిధుల మళ్లింపుపై గతంలో కేంద్రం లేఖలు రాసిందని, కేంద్రం రాసిన లేఖలకు అప్పటి ప్రభుత్వం ఎందుకు బదులివ్వలేదని బండి సంజయ్ నిలదీశారు. కరీంనగర్‌కు స్మార్ట్ సిటీ హోదా ఇచ్చిందని బిజెపి అని తెలియజేశారు.

## వైద్యశాఖ పోస్టుల భర్తీకి ఆర్థిక శాఖ అనుమతి



**హైదరాబాద్ తెలంగాణ వీణ :** తెలంగాణ రాష్ట్రం వైద్య శాఖలో ఖాళీలను భర్తీకి చేయడానికి ఆర్థిక శాఖ అనుమతిస్తూ మార్చి 12న ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో ఉన్న 26 ప్రభుత్వ మెడికల్ కాలేజీలలో 2021 అక్టోబరు నుంచి ఖాళీగా ఉన్న 4,356 పోస్టులను కాంట్రాక్ట్ , ఔట్ సోర్సింగ్ ప్రతిపాదికన భర్తీ చేయాలని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ సూచనల మేరకు ఈ నోటిఫికేషన్ విడుదల కానుంది. జిల్లాకో మెడికల్ కళాశాల ఏర్పాటు చేశాక.. వాటిలో బోధనా సిబ్బందిని నిమించేందుకు రాష్ట్రం వైద్య ఆరోగ్య శాఖ సిద్ధమైంది. మెడికల్ కాలేజ్ ల్లోని ప్రొఫెసర్లు, అసోసియేట్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, సీనియర్ రెసిడెండ్లు అన్ని కలిపి 4,356 పోస్టులకు త్వరలో భర్తీ చేయనున్నారు. 3,155 పోస్టులు కాంట్రాక్ట్, 1,201 మందిని గౌరవ వేతనంతో భర్తీ చేసేందుకు అనుమతులిచ్చినట్లు ఆర్థికశాఖ ప్రత్యేక కార్యదర్శి తెలిపారు.

## మరో రెండు సీట్లకు
# కెసిఆర్ అభ్యర్థుల ప్రకటన

### పార్టీ ముఖ్యనేతలతో చర్చించి నిర్ణం తీసుకున్న అధినేత



**హైదరాబాద్ తెలంగాణ వీణ :** వచ్చే లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో మరో రెండు లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఖరారు చేశారు. వరంగల్ ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ కడియం కావ్యను, చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పేర్లను ప్రకటించారు. బీఆర్ఎస్ ముఖ్య నేతలు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులతో చర్చించి వారి అభిప్రాయాలకు అనుగుణంగా కేసీఆర్ అభ్యర్థులను ఎంపిక చేశారు. తొలి జాబితాలో బీఆర్ఎస్ పార్టీ నలుగురు అభ్యర్థులను ప్రకటించింది. ఖమ్మం లోక్‌సభ స్థానం నుంచి సిట్టింగ్ ఎంపీ, బీఆర్ఎస్ లోక్‌సభాపక్ష నేత నామా నాగేశ్వర్‌రావు, మహబూబాబాద్ (ఎస్టీ రిజర్వ్) స్థానం నుంచి సిట్టింగ్ ఎంపీ మాలోత్ కవిత, కరీంనగర్ నుంచి మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, పెద్దపల్లి (ఎస్సీ రిజర్వ్) స్థానం నుంచి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను ఇప్పటికే ఖరారుచేశారు. లోక్‌సభ ఎన్నికల కార్యాచరణపై భారాస అధినేత కేసీఆర్ కసరత్తు చేస్తున్నారు. వరంగల్ నియోజకవర్గ పరిధిలోని నేతలతో బుధవారం సమావేశమయ్యారు. ఎంపీ పసునూరి దయాకర్, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎమ్మెల్సీ మధుసూదనాచారి తదితర నేతలు సమావేశానికి హాజరయ్యారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన కార్యాచరణతో పాటు అభ్యర్థిత్వంపై చర్చించారు. మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్‌ను మాజీ మంత్రులు దయాకర్‌రావు, సారయ్య.. కేసీఆర్ నివాసానికి తీసుకొచ్చారు. అభ్యర్థి ఎంపికను కేసీఆర్ నిర్ణయానికే నేతలు వదిలిపెట్టినట్లు తెలుస్తోంది.

## బీజేపీ రెండో
# జాబితా విడుదల

### జాబితాలో 72 మందికి చోటు
### తెలంగాణ నుంచి మరో ఆరుగురికి స్థానం



**న్యూఢిల్లీ, తెలంగాణ వీణ :** బీజేపీ రెండో జాబితా విడుదలైంది. 72 మందితో కూడిన సెకండ్ లిస్టును ప్రకటించగా తెలంగాణ నుంచి ఆరుగురికి చోటు లభించింది. మెదక్ నుంచి రఘునందన్ రావు, నల్గొండ నుంచి సైదిరెడ్డి, పెద్దపల్లి నుంచి గోమాస శ్రీనివాస్, ఆదిలాబాద్ నుంచి గోడం నగేశ్, మహబూబాబాద్ సీతారం నాయక్, మహబూబ్ నగర్ నుంచి డీకే ఆరుణ పేర్లను బీజేపీ ప్రకటించింది. ఇప్పటికే ఫస్ట్ లిస్టులో 9 సీట్లకు అభ్యర్థులను ప్రకటించిన బీజేపీ తాజా జాబితాతో తెలంగాణలో మొత్తం 15 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. వరంగల్, ఖమ్మం స్థానాలను పెండింగ్ లో పెట్టింది. వరంగల్ నుంచి ఆరూరి రమేష్ పేరు ఖరారు అయినప్పటికీ చివరి నిమిషంలో ఆయన కేసీఆర్ తో భేటీ అయ్యారు. ఇక ఖమ్మం నుంచి జలగం వెంకట్రావ్ పేరును పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.

# సింగరేణి అభివృద్ధి లక్ష్యంగా అడుగులు

**- 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యం**
**- విలేకరుల సమావేశంలో సింగరేణి డైరెక్టర్ ఎన్ వి కె.శ్రీనివాసరావు**



**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**

సింగరేణి సింగరేణి 2023- 24 ఆర్థిక సంవత్సరానికి గాను అనుకున్న బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 70 మిలియన్ టన్నులు బొగ్గు ఉత్పత్తి సాధించాలని తెలిపారు. మంగళవారం నాటికి 65.41 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించామని రానున్న 19 రోజుల్లో మిగిలిన బొగ్గు ఉత్పత్తి సాధించేందుకు కృషి చేస్తున్నామని సింగరేణి డైరెక్టర్ (పా) ఎన్ వికె. శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం సింగరేణి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఆర్థిక సంవత్సరంలో బొగ్గు ఉత్పత్తి రవాణా సింగరేణి సంస్థలో ఉద్యోగాల నియామకాల గురించి వివరించారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంగా నిర్దేశించుకున్నట్టు తెలిపారు. అనుకున్న లక్ష్యాన్ని అధికమించడంలో ఇంకా 19 రోజులు మిగిలి ఉన్నాయన్నారు. రానున్న రోజుల్లో రోజుకు 2.42 లక్షల టన్నుల ఉత్పత్తి సాధించాలని ఆ దిశగా కార్మికుల కృషి చేయాలని కోరారు. బొగు ఉత్పత్తి ఉత్పాదకతో పాటుగా 70 మిలియన్ టన్నుల బొగు రవాణా చేయాల్సి ఉందని తెలిపారు. మంగళవారం నాటికి 65.59 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి రోడ్డు, రైలు మార్గాల ద్వారా వినియోగదారులకు చేరవేసినట్టు వివరించారు. నిర్దేశించుకున్న 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధనకు ఈ ఏడాది ఏరియాలోని జీకే ఓసి సత్తుపల్లి జెవిఆర్ ఓసి- 2 నుండి అనుకున్న బొగ్గు ఉత్పత్తి కాకపోవడంతో కొంత వెనుకబడి ఉన్నామని తెలిపారు. మొత్తంగా అనుకొనే లక్ష్యాన్ని అధిగమించేందుకు సింగరేణి వ్యాప్తంగా ఉన్న అన్ని బొగ్గు గనుల లక్ష్యంలో పెంపుదల చేశామని దీంతో అనుకున్న లక్ష్యాన్ని అధిగమించేందుకు అవకాశం ఉంటుందని ఆశాభవం వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు 600 బహిర్గత అంతర్గతంగా 1241 పోస్టులు భర్తీ చేశామని మొత్తం 1841 పోస్టులు భర్తీ చేయగా ఇప్పటికే భారీగా ఉద్యోగ ప్రకటన జారీ చేసిందని మరో 1352 పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. సింగరేణిలో పెద్ద ఎత్తున ఉద్యోగాల భర్తీ జరుగుతుందని తెలిపారు. ఉద్యోగ నియామకం పారదర్శకంగా ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా ఉద్యోగ నియమకాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే (ఎడ్ సీల్) ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీకి పరీక్షల నిర్వహణ ఒప్పందం జరుగుతుందని తెలిపారు. సింగరేణిలో డిపెండెంట్ ఎంప్లాయిమెంట్ ద్వారా పెద్ద ఎత్తున నియామకాలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. సింగరేణి చరిత్రలో ఇప్పటివరకు ఏర్పాటు చేయని కార్మికులకు రూ.1 కోటి ప్రమాద బీమా పథకాన్ని ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించిన విషయాన్ని గుర్తు చేశారు. పర్మినెంట్ కార్మికులే కాకుండా కాంట్రాక్టు కార్మికులకు సైతం హెచ్ డి ఎఫ్ సీ బ్యాంకు ద్వారా ప్రమాద బీమా రూ. 30 లక్షలకు వర్తింపు విధంగా బ్యాంకు వారు ముందుకు వచ్చారని వివరించారు. సింగరేణి వ్యాప్తంగా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నామని, సింగరేణి ప్రభావిత ప్రాంతాల నిరుద్యోగ యువకులకు ఇదంతా ఉపయోగపడుతుందని తెలిపారు. 34 రకాల స్కిల్స్ కోసం నిరుద్యోగ యువతకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. త్వరలో కొత్తగూడెం కేంద్రంగా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో జిఎంలు కే.బసవయ్య, బి.హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# రెండు ఎస్టీపీ పనుల పరిశీలన







**తెలంగాణవీణ,హైదరాబాద్ సిటీబ్యూరో:**
జలమండలి చేపడుతున్న ఎస్టీపీ ప్రాజెక్టులో భాగంగా.. నాగోల్, అంబర్ పేట్ లో నిర్మిస్తున్న మురుగు నీటి శుద్ధి కేంద్రాల్ని ఎండీ సుదర్శన్ రెడ్డి బుధవారం పరిశీలించారు.మొదటగా నాగోల్ ఎస్టీపీ వెళ్లిన ఆయన.. అక్కడి పనుల గురించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ లో ఉన్న చిన్న చిన్న పనుల్ని త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు. అందుకోసం తగినంత కార్మికులను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అవసరమైతే అదనపు సిబ్బందిని సమకూర్చుకోవాలని సూచించారు. సివిల్ పనులు పూర్తి చేసి.. ఎలక్ట్రో మెకానిక్ యంత్రాల బిగింపు పనుల్ని వేగవంతం చేయాలని ఆదేశించారు. తర్వాత అంబర్ పేట్ ఎస్టీపీని పరిశీలించి.. వివరాలు అధికారుల్ని అడిగి తెలుసు కున్నారు.ఈ కార్యక్రమంలో ఈడీ డా.ఎం. సత్యనారాయణ, ప్రాజెక్టు డైరెక్టర్ -1 శ్రీధర్ బాబు, ప్రాజెక్టు డైరెక్టర్ -2 సుదర్శన్, నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్షా కిట్లు వితరణ





**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**
ఫ్రెండ్స్ ఫౌండేషన్ కొత్తగూడెం ఆధ్వర్యంలో లక్ష్మీదేవిపల్లి మండలం హేమచంద్రాపురం లోని జడ్పి హై స్కూల్ లో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష కిట్లు వితరణగా అందచేశారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కొత్తగూడెం డి.ఎస్.పి అబ్దుల్ రెహమాన్ చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడారు. పేద విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ జామెట్రీ కిట్‌లు అందజేయడం మంచి పరిణామం అన్నారు. విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు రాయాలని కోరారు. యువత సామాజిక కార్యక్రమాలలో ముందుండాలన్నారు. విద్యార్థి దశ నుండే సామాజిక స్పృహను అలవర్చుకోవాలని సూచించారు. ఫ్రెండ్స్ ఫౌండేషన్ కొత్తగూడెం వ్యవస్థ వ్యవస్థాపకుడు సిహెచ్ శ్రీకాంత్ ను అభినందించారు. ముందుగా విద్యార్థులకు పరీక్షా కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీనివాస్ బజరంగ్దళ్ జిల్లా సంయోజక్ మెరుగు చింటేశ్వర్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ సభ్యులు ఉదయ్ కౌశిక్ శ్యామ్ జయంత్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ ప్రభుత్వ పాఠశాలకు మహార్ధశ

**అభివృద్ధికి రూ.2 కోట్ల నిధుల మంజూరు,**
**హెచ్ఎంకు ప్రొసీడింగ్ అందచేసిన కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి,**



**తెలంగాణ వీణ / ఉప్పల్** ఉప్పల్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మహార్ధశ రానుందని ఉప్పల్ కార్పొరేటర్ మందముల రజితాపరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. పాఠశాల భవనం, ఇతర పనులకు ఏకంగా రూ.2 కోట్ల నిధులను అడుగగానే సీఎం రేవంత్‌రెడ్డి కేటాయించారని తెలిపారు. కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి బుధవారం రెండు కోట్ల నిధులకు సంబంధించిన ప్రొసీడింగ్ కాపీని ఉప్పల్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్ల కి అందజేశారు.ఇదే తరహాలో ఉప్పల్ నియోజకవర్గం లో మిగతా ప్రభుత్వ పాఠశాలలోను భవనాల నిర్మాణం ఇతర మౌలిక సదుపాయాలను కల్పించేందుకు కృషి చేస్తున్నట్టుగా ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. ఉప్పల్ ప్రాంత అభివృద్ధికి నాడు ఎంపీగా నేడు సీఎంగా నిధులను కేటాయిస్తూ అభివృద్ధికి తోడ్పాటును అందిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఈఈ నాగేందర్ ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు ప్రేమ్ కుమార్ ఎల్జబెత్ అజిజ్ శ్రీనయ్య డిగ్రీ కాలేజీ ప్రధానోపాధ్యాయులు సునీత లెక్చరర్ తిరుపతయ్య డివిజన్ అధ్యక్షులు బాకారం లక్ష్మణ్ సీనియర్ నాయకులు రఘుపతి రెడ్డి బజార్ జగనాథ్ గౌడ్ ఎస్.సి .సెల్ అధ్యక్షులు లింగంపల్లి రామ కృష్ణ సల్ల ప్రభాకర్ రెడ్డి , అల్వల భాస్కర్ ఆగం రెడ్డి,అలుగుల అనీల్ కుమార్, జనగామ రామకృష్ణ, తోకట రాజు, పాలడుగు లక్ష్మణ్, శివ గౌడ్, హరి బాబు,రఘు పాల్గొన్నారు.



## మేరు కుల కార్పొరేషన్ ఎర్పాటు పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన వెంకటేష్



**తెలంగాణవీణ,హైదరాబాద్ సిటీబ్యూరో:** మేరు కులానికి కార్పోరేషన్ ఏర్పాటు చేయడం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు,రాష్ట్ర మేరు సంగం నేత కె.వెంకటేష్ కృత్జతలు తెలిపారు.ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల మేరు కులస్తుల చిరకాల ఆకాంక్ష నేడు నెరవేరిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వానికి మేరు ఫెడరేషన్ ఏర్పాటు చేయాలనీ ఎన్నో సార్లు మేరు కులస్తులు పలు సందర్భాలలో రాష్ట్ర మంత్రులకు వినతిపత్రాలు సమర్పించినా ఎలాంటి స్పందన రాలేదని అన్నారు.అంతే కాకుండా మేరు కులస్తులను కించపరుస్తూ కెసిఆర్,కేటీఆర్,హరీష్ రావులు బహిరంగ సభల వేదికలపై సూది పొడుపు కథలు చెప్పి మేరు కులస్తులను అవమాన పరిచారని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల వ్యవధిలోనే మేరు కులస్తులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతో రాష్ట్రంలోని మేరు కులస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఇవ్వాళా క్యాబినెట్ మీటింగ్ లో మేరు కార్పొరేషన్ ఎర్పాటు కి అమోదం తెలపడం పట్ల రాష్ట్రంలోని మేరు కులస్తులు సంబురాలు జరుపుకుంటున్నారని వెంకటేష్ అన్నారు మేరు కార్పొరేషన్ ఏర్పాటు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి,డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకి,బీసీ మంత్రీ పొన్నం ప్రభాకర్ కి,
మంత్రీ శ్రీధర్ బాబు కి రాష్ట్ర క్యాబినేట్ మంత్రులకు సమస్త మేరు కులం తరపున దన్యవాదాలు,కృత్జతలు తెలియజేస్తున్నామని వెంకటేష్ అన్నారు.

## హైకోర్ట్ అడ్వకేట్ గట్క స్వామిని సన్మానం చేసిన నేషనల్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షుడు మంగళ పెళ్లి హుస్సేన్

**మానవ హక్కుల గురించి తెలుసుకోవడం ప్రతి పౌరుడు బాధ్యత అడ్వకేట్ స్వామి**



**తెలంగాణ వీణ /వరంగల్ ప్రతినిధి** మహబూబాబాద్ జిల్లా మార్చి 13 బుధవారం నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ ఆఫ్ ఇండియా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మన సమస్యలపై హైదరాబాదు నుంచి వచ్చిన హైకోర్టు అడ్వకేట్ ఘట్క స్వామిని బుధవారం మహబూబాబాద్ జిల్లా కోర్టు ఆవరణంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ సభ్యులు ఘనంగా సన్మానం చేయడం జరిగింది ఈ సందర్భంగా అధ్యక్షుడు మంగళపెల్లి హుస్సేన్ మాట్లాడుతూ చట్టాల గురించి భారత రాజ్యాంగం గురించి హక్కుల గురించి విధుల గురించి సెక్షన్స్ గురించి,తెలుసుకోవడం వల్ల సమాజంలో ఎలా జీవించాలో తెలుస్తుందని అన్నారు హక్కులతో పాటు బాధ్యతలు కూడా గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా కమిటీ సభ్యులు ఆదిల్ భాష నవీను నెల్లికుదురు మండలం శంకర్ వెలిశాల శ్రీనివాసు ఎను అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## నూతన ఏసిపి నందిరాం నాయక్ కి పుష్ప గుచ్ఛం అంద చేస్తున్న కేడల ప్రసాద్



**తెలంగాణ వీణ /వరంగల్ ప్రతినిధి** అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ (ఏసిపి) లా %ఆ% ఆర్డర్ వరంగల్ నూతనముగా బాధ్యతలు స్వీకరించిన భూక్యా నంది రామ్ నాయక్ కి పుష్ప గుచ్చము అంద చేసి శుభాకాంక్షలు తెలియ చేస్తున్న ధర్మ సమాజ్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కేడల ప్రసాద్ పటేల్
ఈ సందర్భంగా ఏసిపి నందిరామ్ నాయక్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరి రక్షణే ధ్యేయంగా పని చేస్తున్న పోలీసులకు ప్రజల సహాయ సహకారాలు అందిస్తేనే సమాజంలో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ఉంటాయని అన్నారు ప్రజలు గుట్కాలకు గంజాయి కి జూదానికి మట్కా కీ మద్యపానానికి ధూమపానానికి దూరంగా ఉండాలి అని అన్నారు. వీటి వల్లనే సమాజంలో అసాంఘిక కార్యకలాపాలు పెరిగి పోతున్నాయి అని వీటి వల్లనే యువత నేర ప్రవృత్తి వైపు అడుగులు వేస్తున్నారు అని పై వాటి వల్లనే వీరి జీవితాలు జైళ్లలో మగ్గుతున్నాయి అన్నారు ఇప్పటికయినా యువత పై వాటికి దూరంగా ఉండక పోతే చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుంది అని అన్నారు ఏసిపిని కలిసిన వారిలో పోలేపాక ఏలీయా కలకొట్ల సంజీవ జవహర్ లాల్ నెహ్రూ నాయక్ రౌతు శ్రీనివాస్ తదితరులు ధర్మ సమాజ్ పార్టీ నాయకులు ఉన్నారు

## రాజ్యసభ సభ్యులు వికొండ దామోదర్ రావును పరామర్శించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**తెలంగాణ వీణ / ఉప్పల్** గతకొద్ది రోజుల క్రితంరాజ్యసభ సభ్యులు దీవకొండ దామోదర్ రావు మాతృమూర్తి ఆండాళ్ మృతి చెందడం జరిగింది. బుధవారం దశదినకర్మ కి హాజరై దామోదర్ రావు ను , వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కరీంనగర్ బి ఆర్ ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్,



## పెరిక కార్పొరేషన్ ఏర్పాటు కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన కాంగ్రెస్ నేత గరిక సుధాకర్

**తెలంగాణ వీణ / ఉప్పల్** పెరిక( పెరిక క్షత్రియ కుల) కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి సహకరించిన మంత్రులు పొన్నం ప్రభాకర్ కి కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముత్తినెని వీరేశం కి పెరిక కుల పెద్దలకు ధన్యవాదాలు తెలుపుతున్నాము.. పెరిక కుల రాష్ట్ర నాయకుడు కాంగ్రెస్ నాయకుడు.. గరిక సుధాకర్

## మేరు కుల కార్పొరేషన్ ఎర్పాటు పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన వెంకటేష్



**తెలంగాణవీణ,హైదరాబాద్ సిటీబ్యూరో:** మేరు కులానికి కార్పోరేషన్ ఏర్పాటు చేయడం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు,రాష్ట్ర మేరు సంగం నేత కె.వెంకటేష్ కృత్ణతలు తెలిపారు.ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల మేరు కులస్తుల చిరకాల ఆకాంక్ష నేడు నెరవేరిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక అధికారంలోకి వచ్చిన బిఅర్ఎస్ ప్రభుత్వానికి మేరు ఫెడరేషన్ ఏర్పాటు చేయాలనీ ఎన్నో సార్లు మేరు కులస్తులు పలు సందర్భాలలో రాష్ట్ర మంత్రులకు వినతిపత్రాలు సమర్పించినా ఎలాంటి స్పందన రాలేదని అన్నారు.అంతే కాకుండా మేరు కులస్తులను కించపరుస్తూ కెసిఆర్,కేటీఆర్,హరీష్ రావులు బహిరంగ సభల వేదికలపై సూది పొడుపు కథలు చెప్పి మేరు కులస్తులను అవమాన పరిచారని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల వ్యవధిలోనే మేరు కులస్తులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతో రాష్ట్రంలోని మేరు కులస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఇవ్వాళా క్యాబినెట్ మీటింగ్ లో మేరు కార్పొరేషన్ ఎర్పాటు కి అమోదం తెలపడం పట్ల రాష్ట్రంలోని మేరు కులస్తులు సంబురాలు జరుపుకుంటున్నారని వెంకటేష్ అన్నారు మేరు కార్పొరేషన్ ఏర్పాటు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి,డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకి,బీసీ మంత్రీ పొన్నం ప్రభాకర్ కి,మంత్రీ శ్రీధర్ బాబు కి రాష్ట్ర క్యాబినేట్ మంత్రులకు సమస్త మేరు కులం తరపున దన్యవాదాలు,కృత్ణతలు తెలియజేస్తున్నామని వెంకటేష్ తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఏఏ ను వ్యతిరేకించాలి

**తెలంగాణ వీణ, కాప్రా :** వివాదాస్పద పౌరసత్వ సవరణ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఏఏ ను వ్యతిరేకించాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏ ఐ వై ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కె. ధర్మేంద్ర డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కె. ధర్మేంద్రలి లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలులోకి తీసుకొచ్చిన పౌరసత్వ సవరణ చట్టాన్ని తెలంగాణలో అమలు చేయకుండా చూడాలని వారు రాష్ట్రముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ని కోరారు. ప్రజలు సామరస్యంగా జీవిస్తున్న ఈ దేశంలో ఇలాంటి చట్టం తీసుకురావడం సరికాదని వారు అన్నారు. కేంద్రంలోని కాషాయ బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ, లౌకిక విలువలకు తూట్లు పొడిచే వినాశకర చర్యకు పూనుకుందని. మతం పేరుతో విభజన రాజకీయాలు చేస్తున్న మోదీ సర్కార్ మరో ముందడుగు వేసి లోక్ సభ ఎన్నికలకు ముందు పౌరసత్వ (సవరణ) చట్టం–2019ను అమలు చేస్తున్నట్లు ప్రకటించడం అహేతుకమైన చర్య అని వారు అభివర్ణించారు. దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున వ్యతిరేకత వ్యక్తమైనప్పటికీ, విపక్ష పార్టీలు తీవ్ర స్థాయిలో ఆందోళన వ్యక్తం చేసి, ఉద్యమించినప్పటికీ, నిరంకుశ వైఖరితో వ్యవహరిస్తున్న మోదీ సర్కార్ వివాదాస్పద చట్టాన్ని ఆమోదించిన నాలుగు సంవత్సరాల తర్వాత ఈ కుట్రను అమలులోకి తీసుకువచ్చిందని ధ్వజమెత్తారు. సీ ఏ ఏ చట్టం 'వివక్షత'తో కూడినదని అన్నారు. మత–విభజన చట్టాలను ఎట్టిపరిస్థితుల్లోనూ ప్రోత్సహించబోమని వారు తెలిపారు.

## శ్రీశ్రీశ్రీ భూలక్ష్మి దేవి శ్రీ లక్ష్మీ గణపతి శ్రీ సుబ్రహ్మణ్య ధ్వజస్తంభ. శిఖర బలిపీఠ గజవాహన యంత్ర విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**తెలంగాణ వీణ / ఉప్పల్** ఉప్పల్ భరత్ నగర్ లోని శ్రీ శ్రీ శ్రీ భూలక్ష్మి దేవి శ్రీ లక్ష్మీ గణపతి, శ్రీ సుబ్రమణ్య, ధ్వజస్తంభ, శిఖర, బలిపీఠ, గజవాహన, యంత్ర విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలు తీసుకొని శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారి దివ్య ఆశీస్సులు అందుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి . అశేష భక్త జనం కార్యక్రమంలో పాల్గొన్నారు,

## 32 లక్షల అంచనా వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్





**తెలంగాణ వీణ / ఉప్పల్** బుధవారం మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ లోని ఇంద్రనగర్ కాలనీలో సుమారు 32 లక్షల అంచనా వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, డివిజన్ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో అవసరమైన సహకారం అందిస్తూ ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని, ఉప్పల్ నియోజకవర్గం యొక్క అభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ ఎల్లవేళలా డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటానని చెప్పారు. డివిజన్ అభివృద్ధి విషయంలో సహకారం అందిస్తున్న ఎమ్మెల్యే కి డివిజన్ నాయకులకు కార్పొరేటర్ ప్రభుదాస్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ యొక్క అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం దశల వారీగా చేపట్టి పూర్తి కాలనీలో చేపడతామని అన్నారు. రాబోయే రోజుల్లో కూడా ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకుంటూ ముందుకు వెళ్తామని అన్నారు. కాలనీ మహిళలు హర్షం వ్యక్తం చేస్తూ, ఎమ్మెల్యే కి కార్పొరేటర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ వేణుగోపాల్, దుర్గా రెడ్డి, నారం రెడ్డి, ప్రభుల్, విట్టలయ్య గౌడ్, సత్యనారాయణ, పెంటయ్య, కృష్ణమూర్తి, మల్లేష్ గౌడ్, గుమ్మడి జంపాల్ రెడ్డి, ఉల్లెమ్ బాలరాజు, రామకృష్ణ, చంద్రమౌళి, రాజనర్సు, శివ కుమార్, నర్సింహా, సాయి కుమార్, పూస రమేష్, నవీన్ గౌడ్, కుమార్, శశిరాజు, సంజీవ, శివాజీ, శేఖర్ గౌడ్, నిసార్ అహ్మద్ గోరి కాలనీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## అభివృద్ధి అంటే మాటల్లో కాదు చేతల్లో చేసి చూపిస్తున్నాం, ఎమ్మెల్యే బండారి, జిహెచ్ఎంసి స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ కార్పొరేటర్ బన్నాల





**తెలంగాణ వీణ / ఉప్పల్** చిల్కానగర్ డివిజన్లోని ధర్మపురి కాలనీ నుండి సాయిరాం నగర్ కాలనీ ఇరిగేషన్ నాల వరకు 26 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సీవరేజ్ పైప్ లైన్ పనులను ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,, బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ , కార్పొరేటర్ ,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ తో కలిసి ఘనంగా ప్రారంభించారు.అనంతరం ధర్మపురి కాలనీలోని సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ జిఎం సంతోస్ , ఏజీఎం రజనీకాంత్ రెడ్డి, మేనేజర్ సత్యనారాయణ, వర్క్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, స్థానిక బిఆర్ఎస్ నాయకులు, సాయి రామ్ నగర్ , ధర్మపురి కాలనీ సంక్షేమ సంఘాల , ప్రతినిధులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఓటు పై అవగాహన కార్యక్రమం నిర్వహించిన డిపిఓ విశ్వనాధ్ శ్రీనివాస్

**తెలంగాణ వీణఏలూరు రూరల్ మార్చ్ 13.**



1. చాణిక్యపురి కాలనీ కూడలిలో మానవహారంగా ఏర్పడి విద్యార్థులతో ఓటు హక్కు వినియోగంపై నినాదాలు చేయిస్తున్న డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్
2. ఓటుహక్కు ప్రాముఖ్యతను వివరిస్తూ ర్యాలీగా వెళ్తున్న విద్యార్థులు
3. ఏథికల్ ఓటింగ్ జరగాలని, ఓటింగ్ శాతం పెంచే విధంగా తల్లితండ్రులను ప్రోత్సాహించాలని భవిష్యత్తు ఓటర్లలైన విద్యార్థులతో డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్ ముఖాముఖీ కార్యక్రమం

పోలింగ్ శాతం పెంచే లక్ష్యంగా జిల్లాలో జోరుగా స్వీప్ కార్యక్రమాలు

92% శాతం ఓటింగ్ పెంచాలని కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశం

విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా 191 జడ్పీ పాఠశాలలలో, 07 మునిసిపల్ స్కూల్స్ లో చదువుతున్న భవిష్యత్తు ఓటర్లుతో అవగాహనా కార్యక్రమాలు

ఏలూరు : రానున్న ఎన్నికలలో జిల్లాలో ఏథికల్ ఓటింగ్ జరిగే విధంగా, పోలింగ్ శాతం పెంచే లక్ష్యంగా స్వీప్ కార్యక్రమాలు జరుగుతున్నాయని స్వీప్ నోడల్ అధికారి, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. ఈదర సుబ్బమ్మదేవి నగర ప్రాధమికొన్నత పాఠశాల విద్యార్థులతో ఓటుహక్కు వినియోగంపై ముఖాముఖీ కార్యక్రమం నిర్వహించి భవిష్యత్తు ఓటర్లతో ఓటుహక్కు వినియోగంపై మాట్లాడారు. 2019 సర్వత్రిక ఎన్నికలలో 79.77% రాష్ట్రంలో పోలింగ్ నమోదు కాగా ఏలూరు జిల్లాలో 83.75% నమోదు అయ్యిందన్నారు. జిల్లాలో అత్యల్పంగా ఏలూరు నియోజకవర్గంలో ఓటింగ్ శాతం 68.10%గా నమోదయ్యిందని, ఇది రాష్ట్ర అవేరేజ్ కన్నా తక్కువని భవిష్యత్తు ఓటర్లు అయినా విద్యార్థులకు వివరించారు. జిల్లాలో 409 పోలింగ్ కేంద్రాలలో రాష్ట్రలో నమోదైన పోలింగ్ శాతం కన్నా తక్కువ ఓటింగ్ నమోదు అయ్యిందని దీనికి ప్రధాన కారణం పట్టణ ప్రాంతాలలో ఉన్న ఎగువ శ్రేణి వర్గం, యువత ఓటింగ్ ప్రక్రియలో భాగస్వామ్యం కాకపోవడమని అన్నారు. అందుకే రానున్న ఎన్నికలలో 92% ఓటింగ్ శాతం పెంచే విదంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఓటర్స్ టర్న్ అవుట్ ప్రణాళికను ఆమోదించారని దానిలో భాగంగా జిల్లాలో అన్ని ప్రాంతాలలో స్వీప్ కార్యక్రమాలు చేపడుతూ ఓటర్లను చైతన్య పరుస్తున్నామని డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు.

ఓటుహక్కు వినియోగంపై అవగాహన పెంచుకున్న విద్యార్థులు తమతమ తల్లితండ్రులను, బంధువులను చైతన్య పరిచి ఓటుహక్కు వినియోగించుకునే విధంగా సహకరించాలని డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్ కోరారు. అనంతరం విద్యార్థులతో నినాదాలు చేయిస్తూ ర్యాలీ, మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ మహమ్మద్ షరీఫ్, కె. లీలా ధరిణి, మాధవి లత తదితరులు పాల్గొన్నారు.

**ఒక్కరోజులో 40000 మంది విద్యార్థులతో స్వీప్ కార్యక్రమాలు**

జిల్లా వ్యాప్తంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో భవిష్యత్తు ఓటర్లు అయినా విద్యార్థులతో అవగాహనా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.అబ్రహం అన్నారు. జిల్లా వ్యాప్తంగా 191 జడ్పీ స్కూల్స్ లో, 7 మునిసిపల్ స్కూల్స్ లో విద్యార్థులతో క్విజ్, ర్యాలీలు, మానవహారాలు తదితర కార్యక్రమాలు చేపట్టగా సుమారు 40000 మంది విద్యార్థులు పాల్గొన్నారని అన్నారు. వైద్య సిబ్బంది పాల్గొన్నారని, అలాగే 3500 మంది అంగన్వాడీ సిబ్బంది పాల్గొని 40000 ఓటర్ల భాగస్వామ్యంతో జిల్లా వ్యాప్తంగా ర్యాలీలు, మానవహారాలు చెప్పట్టడం జరిగిందని అన్నారు.

## ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం



**తెలంగాణ వీణ, హైదరాబాద్ :** పేద రెడ్డిల అభివృద్ధి కోసం రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని పాతబస్తీ రాజన్నబావి రెడ్డి జన సంఘం హర్షం వ్యక్తం చేసింది. బుధవారం రాజన్నబావి రెడ్డి జన సంఘం వద్ద అసోసియేషన్ ప్రతినిధులు సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి రాజన్నబావి రెడ్డి జన సంఘం అధ్యక్షులు నాన్ వాల్ రాం రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం పలువురికి స్వీట్లు పంచిపెట్టారు. గత ప్రభుత్వాలు ఎవరు తీసుకొని సాహసోపేత నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రెడ్డి జన సంఘం ప్రతినిధులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి జన సంఘం ప్రతినిధులు బొక్క రామచంద్రా రెడ్డి, ఆర్. అశోక్ రెడ్డి, టి. మురళీధర్ రెడ్డి, ఎస్. మధుసూదన్ రెడ్డి, జె. కృష్ణా రెడ్డి, ఎన్. ప్రమోద్ రెడ్డి, ఎం. మోహన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, సత్యం రెడ్డి, జనార్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముద్రగడ వైసీపీ చేరికలో ట్విస్ట్..

## రేపటి ప్రోగ్రాం వాయిదా!



**హైదరాబాద్ :**కాపు నేత ముద్రగడ పద్మనాభం వైసీపీ చేరిక వాయిదా పడింది. మార్చి 14వ తేదీన కిర్లంపూడి నుంచి తాడేపల్లికి వెళ్లి ఏపీ సీఎం జగన్ సమక్షంలో వైసీపీలో చేరతానని ముద్రగడ ఇటీవల ప్రకటించారు. కానీ పలు భద్రతా కారణాల రీత్యా ఈ కార్యక్రమాన్ని ముద్రగడ వాయిదా వేసుకున్నారు. కిర్లంపూడి నుంచి తాడేపల్లికి కార్లలో ర్యాలీగా వెళ్లాలని తీసుకున్న నిర్ణయాన్ని కూడా రద్దు చేసుకున్నారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ కాపు సోదరులకు ముద్రగడ ఓ లేఖ రాశారు.తాను వైసీపీలో చేరతానని ప్రకటించిన తర్వాత.. ఊహించిన దానికంటే కూడా భారీ స్థాయిలో స్పందన వచ్చిందని ముద్రగడ లేఖలో తెలిపారు.

అయితే సెక్యూరిటీ ఇబ్బంది వల్ల ఎక్కువ మంది వస్తే కూర్చోవడానికే కాదు.. కనీసం నిలడడానికి కూడా స్థలం సరిపోదని.. అలాగే వచ్చిన ప్రతి ఒక్కరినీ చెక్ చేయడం చాలా ఇబ్బందని చెప్పడంతో తాడేపల్లికి ర్యాలీగా వెళ్లాలన్న నిర్ణయాన్ని రద్దు చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 15 లేదా 16వ తేదీన ఒక్కడినే వెళ్లి సీఎం జగన్ సమక్షంలో పార్టీలో చేరతానని వెల్లడించారు. అందర్నీ నిరుత్సాహపరిచినందుకు క్షమించాలని అభిమానులను కోరారు. మీ అందరి ఆశీస్సులు తప్పకుండా అందించాలని లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు.

# సూర్యాపేట ఎస్‌బీఐలో ఘరానా మోసం..

## కస్టమర్లకు తెలియకుండా రూ. 10 కోట్లు కాజేసిన మేనేజర్

**హైదరాబాద్ :**హైదరాబాద్‌లోని రామంతపూర్ ఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజర్ సైదులు మోసాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. గతంలో రామంతపూర్ ఎస్‌బీఐ బ్రాంచ్‌లో మేనేజర్‌గా పనిచేసిన సైదులు.. నకిలీ పత్రాలు సృష్టించి ఖాతాదారులకు తెలియకుండా 2.80 కోట్లను కాజేశాడు. ఈ కేసు విచారణ జరుపుతున్న పోలీసులకు.. మరో షాకింగ్ విషయం తెలిసింది. సూర్యాపేట ఎస్‌బీఐ బ్రాంచ్‌లో పనిచేసినప్పుడు కూడా ఇదే తరహా మోసానికి పాల్పడి సుమారు రూ.10 కోట్లు కొట్టేసినట్లు బయటపడింది. ఈ విషయం తెలియడంతో బాధితులు పోలీసులను ఆశ్రయిస్తున్నారు.అసలేం జరిగిందంటే..గతంలో షేక్ సైదులు హైదరాబాద్‌లోని రామంతపూర్ ఎస్‌బీఐ బ్రాంచ్‌లో మేనేజర్‌గా పనిచేశాడు. ఆ సమయంలో గంగ మల్లయ్య అనే మరో బ్యాంక్ ఉద్యోగి సహాయంతో ఖాతాదారులకు తెలియకుండా వాళ్ల డాక్యుమెంట్లు తీసుకుని లోన్‌లు అప్లై చేశాడు. 19 మంది పేరిట నకిలీ పత్రాలు సృష్టించి దాదాపు రూ.2.80 కోట్లను కాజేశాడు. అయితే రామంతపూర్ బ్రాంచ్ నుంచి సైదులు ట్రాన్స్‌ఫర్ అయ్యి కొత్త మేనేజర్ రావడంతో వీళు చేసిన మోసం బయటపడింది. దీంతో సైదులుపై కొత్త మేనేజర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయం తెలియడంతో భార్య, కొడుకుతో కలిసి మేనేజర్ సైదులు పరారయ్యాడు. వీరికోసం గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులు.. గతంలో కూడా ఇలాంటి మోసాలు చేశారా? అనే కోణంలోనూ విచారణ జరిపారు. ఈ క్రమంలోనే సూర్యాపేటలోనూ ఇదే తరహా మోసం చేసి రూ. 10 కోట్లు కొట్టేసినట్లు తెలిసింది.

# నెటిజన్లను ఆకట్టుకుంటున్న ఫుడ్ థీమ్డ్ పెయింటింగ్



**హైదరాబాద్ :**నగరాలు, వివిధ ప్రాంతాల్లో ప్రత్యేక కుడ్య చిత్రాలు, ఆర్ట్ వర్క్స్ పలువురిని ఆకట్టుకుంటాయి. తాజాగా తమిళనాడులో సింగపూర్‌కు చెందిన ఆర్టిస్ట్ కుడ్య చిత్రాలు సోషల్ మీడియా యూజర్ల దృష్టిని ఆకర్షించాయి. విజువల్ ఆర్టిస్ట్ ఇప్ యూ చోంగ్ ఉక్కడంలో స్థానిక తమిళనాడు ఆహార పదార్ధాలతో కూడిన నాలుగు అంతస్తులపై భారీ కుడ్య చిత్రం అమర్చాడు. రండి..కలిసి తిందాం అని టైటిల్ ఇచ్చారు.ఈ పెయింట్ కోసం చోంగ్ గత నెలలో 9 రోజుల పాటు కష్టపడ్డాడు. తన డిజైన్‌లకు స్ఫూర్తి ఎలా రేకెత్తిందనే వివరాలను అతడు వెల్లడించాడు.

అరటి ఆకులో ప్రజలు స్థానిక వంటకాలను ఆరగించడం ఈ వీడియోలో కనిపిస్తుంది. రోడ్డు పక్కన స్టాల్ వద్ద ఓ వ్యక్తి తాజా, క్రిస్పీ దోశలను తయారుచేయడం కూడా వీడియోలో చూడొచ్చు. కుడ్య చిత్రం ఫొటోలు, ఆర్టిస్ట్ పనిలో ఉండగా బిహైండ్ ద సీన్స్ షాట్స్ కూడా ఈ వీడియోలో కనిపిస్తాయి. స్థానికుల కోసం ఇక్కడి సంస్కృతి, ఫుడ్ కల్చర్‌పై తాను మనసు పెట్టి కుడ్య చిత్రాన్ని ఆవిష్కరించానని క్యాప్షన్‌లో రాసుకొచ్చాడు. కుడ్య చిత్రంలో ఓ వ్యక్తి గ్లాస్‌లో వేడి వేడి ఫిల్టర్ కాఫీ పోస్తుండటం కనిపిస్తుంది. బ్యాక్ గ్రౌండ్లో అరటి ఆకులో ఇడ్లీ, ఊతప్పం, మేదు వడ, పొడి మసాలా ఇతర స్థానిక ఆహార పదార్ధాలు చూడొచ్చు.

ఇదే ఆకులో మరోవైపు క్రిస్పీ దోశ, వైట్, రెడ్ చట్నీ ఉంటాయి. కుడ్య చిత్రం కింది భాగంలో వీధి వ్యాపారి అటుగా వెళుతుండటం కనిపిస్తుంది. అతడి క్రియేటివిటీని పలువురు ఇన్‌స్టాగ్రాం యూజర్లు ప్రశంసించారు. సో బ్యూటిఫుల్ అని ఓ యూజర్ కామెంట్ చేయగా, నోరూరించేలా ఉందని, అద్భుతమని మరికొందరు యూజర్లు రాసుకొచ్చారు. శ్రామికుల ప్రేమ ఫలితమని మరో యూజర్ కామెంట్ చేశారు. మీరు ప్రపంచమంతా తిరిగి వారి వీధుల్లో మీ అద్భుతమైన పెయింటింగ్స్ షేర్ చేస్తుంటారని భావిస్తున్నానని మరొక యూజర్ కామెంట్ చేశారు.

# పెళ్లి వీడియో తీశాడు.. వరుడి సోదరితో పారిపోయాడు



**పాట్నా:** ఒక వీడియోగ్రాఫర్ పెళ్లిలో వీడియోలు తీశాడు. ఆ తర్వాత వరుడి సోదరితో కలిసి పారిపోయాడు. ఆమె తండ్రి ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేశాడు. వీడియోగ్రాఫర్, అతడితో వెళ్లిన మహిళ కోసం వెతుకుతున్నారు. బీహార్‌లోని ముజఫర్‌పూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. చందవారా ఘాట్ దామోదర్‌పూర్ ప్రాంతంలో ఒక వ్యక్తి పెళ్లి జరిగింది. వీడియోగ్రాఫర్ గోలు కుమార్ ఆ వివాహం వీడియో తీశాడు. ఈ క్రమంలో వరుడి సోదరితో చనువు పెంచుకున్నాడు. పెళ్లి తర్వాత వారిద్దరూ కలిసి తమ ఇళ్ల నుంచి పారిపోయారు.కాగా, ఆ మహిళ తండ్రి లక్ష్మణ్ రాయ్‌కు ఆమె భర్త ఫోన్ చేసి ఈ విషయం చెప్పాడు. దీంతో మహిళ తండ్రి వీడియోగ్రాఫర్ గోలు కుమార్ ఇంటికి వెళ్లి ఆరా తీశాడు.

తనకు ఏమీ తెలియదని వీడియోగ్రాఫర్ తండ్రి చెప్పాడు. అయితే గోలు కుమార్ ఒక మహిళను గ్రామానికి తీసుకువచ్చాడని, ఆ తర్వాత వారిద్దరూ కలిసి వెళ్లిపోయారని స్థానికులు తెలిపారు.మరోవైపు మహిళ తండ్రి లక్ష్మణ్ రాయ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మార్చి 4న మార్కెట్‌కు వెళ్లిన తన కుమార్తె అదృశ్యమైందని తెలిపాడు. వీడియోగ్రాఫర్ గోలు కుమార్ ఆమెను కిడ్నాప్ చేశాడని ఆరోపించాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వీడియోగ్రాఫర్, అతడితో వెళ్లిన మహిళ కోసం వెతుకుతున్నారు.

## ఏపీఎస్ఆర్టీసీ ఎండీ ద్వారకా

# తిరుమలరావు పేరిట నకిలీ ఫేస్‌బుక్ ఖాతా..

### పోలీసులకు ఫిర్యాదు

**అమరావతి :** సైబర్ నేరగాళ్లు ఆకాశమే హద్దుగా రెచ్చిపోతున్నారు. సాధారణ ప్రజల నుంచి పోలీసు ఉన్నతాధికారుల వరకు వారి వారి పేరిట నకిలీ ఖాతాలను సృష్టించి డబ్బులు వసూలు చేస్తున్నారు. తాజాగా ఏపీకి చెందిన ఓ ఉన్నతాధికారి ఖాతాను తయారు చేయడంతో స్పందించిన అధికారి పోలీ సులకు ఫిర్యాదు చేశారు.ఏపీఎస్ఆర్టీసీ చెందిన మేనేజింగ్ డైరెక్ట ర్ ద్వారకా తిరుమలరావు పేరిట నకిలీ ఫేస్‌బుక్ ఖాతాను సైబ ర్ నేరగాళ్లు ఓపెన్ చేశారు . పోలీస్ యూనిఫాంలో ఉన్న ఫొటోతో ఖాతా తెరిచిన విషయాన్ని తెలుసుకున్న ఆర్టీసీ ఎండీ వెం టనే విజయవాడ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన

# కాంగ్రెస్‌కు భారీ షాక్

## : బీజేపీలో చేరిన మాజీ మంత్రి



**హైదరాబాద్ :**లోక్‌సభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌కు బుధవారం గట్టి ఎదురుదెబ్బ తగిలింది. కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి పద్మాకర్ వల్వి బీజేపీలో చేరారు. మహారాష్ట్ర బీజేపీ చీఫ్ చంద్రశేఖర్ భవన్‌కులే, పార్టీ నేత అశోక్ చవాన్ సమక్షంలో పద్మాకర్ బీజేపీలో చేరారు.గతంలో పద్మాకర్ వల్వి షహద నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా వ్యవహరించారు. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ్ యాత్ర మహారాష్ట్రలో కొన సాగుతున్న క్రమంలో పద్మాకర్ రాజీనామా ఆ పార్టీలో ప్రకంపనలు రేపింది. మిలింద్ దియో రా, అశోక్ చవాన్‌ల తర్వాత కాంగ్రెస్ పార్టీని వీడిన మూడో ప్రముఖ నేత పద్మాకర్ కావడం గమనార్హం.

## 2 కోట్ల మంది శరణార్ధులకు ఇండ్లు ఎలా సమకూరుస్తారు..: బీజేపీని నిలదీసిన ఆప్ నేత అతిషి



**హైదరాబాద్ :**పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ)పై ఆప్ నేత, ఢిల్లీ మంత్రి అతిషి కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్ నుంచి వచ్చిన శరణార్ధులు తలదా చుకునేందుకు రెండు కోట్ల ఇండ్లను బీజేపీ సమకూరుస్తుందా అని ఆమె ప్రశ్నించారు. వారికిచ్చేందుకు బీజేపీ వద్ద కోటిన్నర నుంచి రెండు కోట్ల ఇండ్లు ఏమైనా ఉన్నాయా అని ఆమె నిలదీశారు.పేద నిర్వాసితులు ఉండేందుకు అవసరమైన స్ధలం లేకపోవడంతో వారంతా ముంబై, ఢిల్లీ, కోల్‌కతాల్లోని మురికివాడల్లో బతుకు వెళ్లదీయాల్సిన పరిస్ధితి నెలకొందని అతిషి ఆందోళన వ్యక్తం చేశారు. శరణార్ధులకు ఉద్యోగాలు రాకుంటే వారు దోపిడీలు, దొంగతనాలకు పాల్పడితే శాంతి భద్రతల సమస్య తలెత్తుతుందని అన్నారు.బీజేపీ ఓటు బ్యాంక్ రాజకీయాలను అనుసరిస్తోందని ఆమె మండి పడ్డారు. చరిత్ర చూస్తే ఏ దేశం కూడా ఇతర దేశస్ధులకు తలుపులు తెరిచిన ఉదంతం కనిపిం చదని చెప్పారు. భారత్‌లో మాత్రం ఇలా జరుగుతోందని, వారిని భారత పౌరులుగా మా ర్చాలని బీజేపీ కోరుకుంటోందని, ఆ కోటిన్నర, రెండు కోట్ల మందిని తమ ఓటు బ్యాంకుగా మలుచుకునేందుకే ఇదంతా చేస్తున్నారా అని ఢిల్లీ మంత్రి కాషాయ పార్టీని ప్రశ్నించారు.

## ఏపీలో అభ్యర్ధుల జాబితాను ప్రకటిస్తున్న పార్టీలు..

# 16న వైసీపీ తుది జాబితా



**అమరావతి :** ఏపీలో అధికార వైసీపీ పారీ అసెంబ్లీ అభ్యర్ధుల తుది జాబితాను విడుదల చేసేందుకు కసరత్తులు ముమ్మరం చేసింది. ఈనెల 16న ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద ఆ పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అభ్యర్ధుల జాబితాను విడుదల చేయనున్నారు. అందరికంటే ముందుగానే జాబితాను సిద్ధం చేసుకున్న జగన్ వాటిని ప్రకటించడంలో జాప్యం చేస్తూ వస్తున్నారు.గత రెండు నెలల ముందు నుంచే సర్వే రిపోర్టు ల ఆధారంగా 50కిపైగా సిట్టింగ్ ఎమ్మెల్యేల స్థానాల్లో అభ్యర్ధులను మార్చి ఇతరులకు సమన్వయ బాధ్యతలు అప్పగించి వారికే ఈసారి ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తున్నారు. 2019లో జరిగిన ఎన్నికల్లో 175 అసెంబ్లీ సీట్లల్లో 151 స్థానాలను గెలుచుకోగా 25 ఎంపీ స్థానాల్లో 22 ఎంపీ స్థానాలు వైసీపీ,

3 స్థానాల్లో టీడీపీ గెలు చుకుంది.ఇప్పటికే రాష్ట్రంలోని ప్రధాన ప్రతిపక్షం టీడీపీ, కూటమి పార్టీ జనసేనలకు చెందిన అభ్యర్ధుల తొలి జాబితాను విడుదల చేసిన విషయం తెలిసిందే. టీడీపీ మరో ముందడుగు వేసి ఈనెల 14న రెండో జాబితాను విడుదల చేయనున్నారు. ఈ జాబితాలో కొన్ని పార్లమెంట్ స్థానాలకు పోటీ చేసే టీడీపీ అభ్యర్ధుల పేర్లను ప్రకటిస్తామని చంద్రబాబు నాయుడు బుధవారం వెల్లడించారు.

## విషం తాగి మూడు నెలల చిన్నారికి పాలిచ్చిన తల్లి.. ఏపీలో విషాదం



**హైదరాబాద్ :**ఓ తల్లి తీసుకున్న నిర్ణయం మూడు నెలల చిన్నారిని బలితీసుకుంది. ఆత్మహత్య చేసుకు ందామని భావించి విషం తాగిన ఓ మహిళ.. ఏడుస్తున్న బిడ్డకు పాలివ్వ డంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. ఈ హృదయ విదారక ఘటన ఏపీలోని నంద్యాల జిల్లాలో చోటు చేసు కుంది. వివరాల్లోకి వెళ్తే.. సిరివెళ్ల మండలం ఎర్రగుంట్లకు చెందిన ఇందుమతి(26) కుటుంబ కలహాలతో విసిగిపోయిన ఓ మహిళ తనువు చాలించాలని భావించింది. ఈ క్రమంలో ఆత్మహత్య చేసుకుందామని నిర్ణయించుకుని.. బుధవారం ఉదయం విషం (కల్లాపి పౌడర్) తాగింది. ఇంతలోనే తన మూడు నెలల చిన్నారి గుక్కబెట్టి ఏడుస్తూ కనిపించింది. దీంతో తల్లి మనసు ఆపుకోలేక ఆ చిన్నారికి పాలుపట్టింది. అప్పటికే విషం ఇందుమతి శరీరం మొత్తం పాకడంతో.. పాల ద్వారా చిన్నారి శరీరంలోకి కూడా విషం ఎక్కింది. దీంతో తల్లీబిడ్డలు ఇద్దరూ అక్కడికక్కడే మరణించారు. అయితే కొంతకాలంగా ఇందుమతి మానసిక పరిస్థితి సరిగ్గా లేదని స్థానికులు చెబుతున్నారు.

## పెళ్లి వేడుకల్లో 30 తులాల బంగారం అపహరణ.. విచారణ చేపట్టిన పోలీసులు

**జోగులాంబ గద్వాల :** పెళ్లి వేడుకల్లో 30 తులాలు బంగారం ఆభరణాలను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించిన సంఘటన జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. గద్వాల మండలం బీరెల్లి గ్రా మానికి చెందిన కృష్ణ వర్ధన్ రెడ్డి గద్వాలలో నివాసం ఉంటున్నాడు. వారి సోదరుడు కుమా రుని పెళ్లి జిల్లా కేంద్రంలోని ఎస్వీ హెవెంటాలో నిర్వహించారు.

# ఆగని ఎర్ర సంక్షోభం ఎర్ర సముద్రంలో సంక్షోభం కొనసాగుతున్నది

**న్యూఢిల్లీ :** ఎర్ర సముద్రంలో సంక్షోభం కొనసాగుతున్నది. నౌకలపై దాడులు నిత్యం జరుగుతూనే ఉన్నాయి. పరిస్థితుల్ని చూస్తే ఇప్పుడాప్పుడే ఆగేలా కనిపించడం లేదు. దీంతో వచ్చే ఆర్థిక సంవత్సరం (2024-25)లోనూ సముద్ర జలాలపై వాణిజ్యం తీవ్రంగానే ప్రభావితం కావచ్చన్న అంచనాలు వ్యక్తమవుతున్నాయి. గ్లోబల్ ట్రేడ్ రిసెర్చ్ ఇనీషియేటివ్ (జీటీఆర్ఐ) తాజా నివేదిక ప్రకారం ఎర్ర సముద్రంలో నెలకొన్న ఇబ్బందికర పరిణామాలతో షిప్పింగ్ ఖర్చులు 40-60 శాతం పెరుగుతున్నాయి. సరకు రవాణా ఆలస్యం.. బీమా ప్రీమియం వ్యయాన్ని 15-20 శాతం పెంచుతున్నది. ఫలితంగా ఆయా సంస్థల లాభాలను తగ్గిస్తుండగా, ఎగుమతులను ప్రశ్నార్థకం చేస్తున్నాయి. గత ఏడాది అక్టోబర్ 19న యెమన్ తీర సమీపంలో సరకు రవాణా నౌకలపై హౌతీలు దాడులు చేయడంతో ఈ సంక్షోభం మొదలైన విషయం తెలిసిందే. ఈ ఖండాలపై దెబ్బఎర్ర సముద్ర పరిణామాలు ఆసియా, ఆఫ్రికా, యూరప్ దేశాల్లోని పరిశ్రమలకు మింగుడుపడకుండా ఉన్నాయి. ముఖ్యంగా భారత వాణిజ్యంపై తీవ్ర ప్రభావమే పడుతున్నదని జీటీఆర్ఐ చెప్తున్నది. మిడిల్ఈస్ట్, ఆఫ్రికా, యూరప్ దేశాలతో భారత వ్యాపార సంబంధాలు ఇబ్బందుల్లో పడుతున్నాయని పేర్కొన్నది. ముడిచమురు, ఎల్ఎన్జీ దిగుమతులకు బాబ్ ఎల్-మండేబ్ జలసంధిపైనే భారత్ ఎక్కువగా ఆధారపడుతున్నది. ఇక గత ఆర్థిక సంవత్సరం (2022-23) 105 బిలియన్ డాలర్ల విలువైన ముడిచమురు దిగుమతులు (మొత్తం భారతీయవార్షిక ముడిచమురు దిగుమతుల్లో దాదాపు 65 శాతం) ఇరాక్, సౌదీ అరేబియా తదితర దేశాల నుంచి సూయెజ్ జలసంధి ద్వారానే భారత్‌కు వచ్చాయి. అలాగే ఆయా దేశాలకు ఈ జలసంధుల గుండానే సరకు రవాణా భారత్ నుంచి జరుగుతున్నది. యూరప్, ఉత్తర అమెరికాతో వ్యాపార వాణిజ్యంలో సుమారు 50 శాతం దిగుమతులు, 60 శాతం ఎగుమతులు (113 బిలియన్ డాలర్ల విలువైనవి) ఈ మార్గం ద్వారానే జరుగుతున్నాయి. దీంతో ఇక్కడి ఇబ్బందులు భారత్‌కు ఆర్థికంగా, భద్రతాపరంగా కూడా కొత్త చిక్కుల్నే తెచ్చిపెడుతున్నాయని జీటీఆర్ఐ విశ్లేషిస్తున్నది.సరకు రవాణాపై ప్రభావంరెడ్ సీలో సంక్షోభం.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2023-24) దేశీయ ఎగుమతుల్ని గత ఆర్థిక సంవత్సరం (2022-23)తో పోల్చితే 6.7 శాతం మేర తగ్గించవచ్చున్న అంచనాలున్నాయి. 2022-23లో భారత్ నుంచి 451 బిలియన్ డాలర్ల ఎగుమతులు జరిగాయి. అయితే ఈసారి 421 బిలియన్ డాలర్లకే పరిమితం కావ




చ్చని రిసెర్చ్ అండ్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ డెవలపింగ్ కంట్రీస్ (ఆర్ఐఎస్) చెప్తున్నది. దీంతో 30 బిలియన్ డాలర్ల (రూ.2.50 లక్షల కోట్లు) వరకు పడిపోవచ్చని తెలుస్తున్నది. ఎర్ర సముద్రంలో సరకు రవాణా నౌకలకు హౌతీ మిలిటెంట్ల నుంచి ప్రమాదం పొంచి ఉండటంతో కంటైనర్ షిప్పింగ్ రేట్లు అమాంతం పెరిగాయి. అంతేగాక ప్రయాణ ఖర్చులు, కంటైనర్లలోని సరకులకు సంబంధించిన బీమా ప్రీమియంలూ భారంగా తయారయ్యాయి. దీంతో ఎగుమతిదారులు వెనకడుగు వేస్తున్నట్టు ఆర్ఐఎస్ డైరెక్టర్ సచిన్ చతుర్వేది చెప్తున్నారు. ఇప్పటికే భారతీయ ఎగుమతిదారులు 25 శాతం ఎగుమతుల్ని ఆపేసినట్టు దేశీయ ఎగుమతి సంస్థల సమాఖ్య (ఎఫ్ఐఈవో) డైరెక్టర్ జనరల్ అజయ్ సహాయ్ తెలిపారు. ఎర్ర సముద్రం మీదుగా వెళ్లే నౌకలు దాదాపు 44 శాతం తగ్గాయని ప్రపంచంలోనే అతిపెద్ద షిప్ బ్రోకర్ క్లార్క్సన్ రిసెర్చ్ గుర్తు చేస్తున్నది. సరకు రవాణా సామర్థ్యం కూడా 40 లక్షల టన్నుల నుంచి 25 లక్షల టన్నులకు తగ్గిందంటున్నది.భారత్‌కు నష్టమేమిటి?హౌతీ తిరుగుబాటుదారుల దుశ్చర్యతో హిందూ మహాసముద్రంలో భాగమైన అరేబియా సముద్రం ద్వారా భారత్ నుంచి ఐరోపా, అమెరికా ఈస్ట్ కోస్ట్, మిడిల్ ఈస్ట్, ఆఫ్రికా దేశాలకు జరిగే వాణిజ్యం ఇబ్బందుల్లో పడింది. మెడిటరేనియన్ సముద్ర తీరంలోని ఆయా దేశాలకు బాబ్ ఎల్-మండేబ్ జలసంధి ద్వారా ఎర్ర సముద్రం మీదుగా సూయెజ్ జలసంధి నుంచే భారతీయ ఎగుమతులు చేరుతున్నాయి. అలాంటిది బాబ్ ఎల్-మండేబ్ జలసంధిపై హౌతీ తిరుగుబాటుదారుల దాడులు జరుగుతుండటంతో ఆ మార్గంలో వెళ్లలేని పరిస్థితి నెలకొన్నది. దీంతో ఈ రూట్‌కు ప్రత్యామ్నాయం.. కేప్ ఆఫ్ గుడ్ హోప్ చుట్టూ తిరిగి వెళ్లడమే. ఇలా వెళ్తే 6వేల కిలోమీటర్ల దూరం పెరుగుతుంది. అదనంగా 10 రోజులు ప్రయాణించాల్సి ఉంటుంది. ఇందుకు మరో 10 లక్షల డాలర్లదాకా ఇంధన ఖర్చు అవుతుంది. ఈ క్రమంలో బీమా వ్యయం కూడా భారంగానే తయారవుతుంది. ఇక ఇదే మార్గం గుండా భారత్‌కు ముడి చమురు దిగుమతులూ జరుగుతున్నాయి. దీంతో ఇప్పటికే విజృంభించిన ద్రవ్యోల్బణం దేశంలో ఇంకా పెరుగుతుందన్న భయాలు వ్యక్తమవుతున్నాయి.అసలేం జరుగుతోంది?గాజాపై ఇజ్రాయెల్ దాడులను వ్యతిరేకిస్తూ ఎర్ర సముద్రంలో నౌకలపై హౌతీ తిరుగుబాటుదారులు విరుచుకుపడుతున్నారు. వీరికి ఇరాన్ మద్దతున్నది. ఆసియా, ఐరోపా దేశాల మధ్య వర్తక, వాణిజ్యానికి వీలుగా హిందూ మహాసముద్రం, మెడిటరేనియన్ సముద్రం నడుమ ఉండే దారే ఈ ఎర్ర సముద్రం. దీనికి ఒక చివరన సూయెజ్ జలసంధి ఉంటే.. మరో చివరన బాబ్ ఎల్-మండేబ్ జలసంధి. 30 కిలోమీటర్ల వెడల్పుండే ఈ బాబ్ ఎల్-మండేబ్ జలసంధిలోనే నిరుడు నవంబర్‌లో కనీవినీ ఎరుగని రీతిలో హెలీక్యాప్టర్ నుంచి ఓ నౌకను హౌతీ తిరుగుబాటుదారులు హైజాక్ చేశారు. ఈ నేపథ్యంలో ఈ మార్గం గుండా మార్స్, హపాగ్-లాయిడ్ వంటి అగ్రశ్రేణి షిప్పింగ్ కంపెనీలు తమ కార్యకలాపాలను తాత్కాలికంగా ఆపేశాయి. మరికొన్ని సంస్థలు తమ కంటైనర్ల ధరల్ని బాగా పెంచి నడిపించే ధైర్యం చేస్తున్నాయి. ఈ పరిణామం యావత్తు ఆసియా-ఐరోపా ట్రేడింగ్‌ను ప్రభావితం చేస్తున్నదిప్పుడు. ప్రపంచ వాణిజ్యంలో ఈ మార్గం గుండా జరిగే ఎగుమతి-దిగుమతుల వాటా 12 శాతంగా ఉన్నది. నిజానికి మొదట్లో ఇజ్రాయెల్ నౌకలనే హౌతీ రెబల్స్ లక్ష్యంగా చేసుకున్నారు. కానీ ఆ తర్వాత అన్ని నౌకలపైనా క్షిపణులతో దాడులకు తెగబడుతున్నారు.ఎర్ర సముద్రంలో ఏర్పడ్డ పరిస్థితులు ఆయా ఉత్పత్తుల కొరతకు దారితీస్తున్నాయి. దీంతో కంపెనీల లాభాలు పడిపోతున్నాయి. టెక్స్‌టైల్, తోలు పరిశ్రమలకూ సంక్షోభం సెగ తగులుతున్నది. భారతీయ దిగుమతులపైనేగాక, ఎగుమతులపైనా ప్రభావం పడుతున్నది. అయితే ఆటో రంగ సంస్థలు వివిధ రకాల రవాణా మార్గాలను ఎంచుకొంటూ కొంతమేర సమస్యల్ని అధిగమిస్తున్నాయి. -అజయ్ శ్రీవాత్సవ్,జీటీఆర్ఐ వ్యవస్థాపకుడు

# ఈసీల నియామకానికి సెలక్షన్ కమిటీ సమావేశం..

## మంత్రిత్వశాఖకు అధిర్ రంజన్ చౌదరి లేఖ..!

**న్యూఢిల్లీ :**త్వరలో ఎన్నికల కమిషన్‌లో ఇద్దరు కొత్త కమిషనర్లు నియామకమయ్యే అవకాశం ఉన్నది. ఈ నెల 15న ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన సెలక్షన్ కమిటీ సమావేశం జరుగనున్నది. కమిషనర్ల నియామకం తర్వాత సార్వత్రిక ఎన్నికల నగారా మోగనున్నట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఎన్నికలకు నోటిఫికేషన్ మరో ఐదారు రోజులు పడుతుందని పేర్కొన్నాయి. సెలక్షన్ కమిటీ సమావేశానికి ముందు లోక్‌సభలో ప్రతిపక్ష నేత అధిర్ రంజన్ చౌదర్ న్యాయశాఖ మంత్రిత్వ శాఖకు లేఖ రాశారు. ఎలక్షన్ కమిషనర్ పదవికి ఎంపిక చేసిన అభ్యర్థుల బయోడేటాతో వివరాలను పంపాలని మంత్రిత్వ శాఖను కోరారు.ఎలక్షన్ కమిషనర్ పదవికి ఎంపిక చేసిన అభ్యర్థుల సమాచారాన్ని శాసనసభ శాఖ కార్యదర్శి రాజీవ్ మణికి రాసిన లేఖలో కాంగ్రెస్ నేత కోరారు. ఈసీల నియామకానికి సీవీసీ, సమాచార కమిషనర్లతో సహా ఇతర ఉన్నతాధికారుల నియామకానికి సంబంధించి విధానాన్ని అనుసరించాలని న్యాయమంత్రిత్వ శాఖ



అధికారులను సూచించారు. సీఐసీ, సీవీసీ ఎంపికకు ప్రధాని నేతృత్వంలోని కమిటీలో ప్రతిపక్ష నేత సైతం సభ్యుడిగా ఉంటారు. ఈ నెల 14న మధ్యాహ్నం 12 గంటలకు ఇద్దరు ఎన్నికల కమిషనర్లను ఎంపిక చేసేందుకు హైపవర్ ప్యానెల్ సమావేశం జరుగుతుందని సమాచారం.
కమిటీ ఏకాభిప్రాయం లేదంటే మెజారిటీ ఆధారంగా ఇద్దరి పేర్లను కమిషనర్లుగా నిర్ణయించి రాష్ట్రపతికి సిఫారసు చేయనున్నారు. అనంతరం నియామకానికి సంబంధించి నోటిఫికేషన్‌ను రాష్ట్రపతి అధికారికంగా విడుదల చేస్తారు. మొన్నటి వరకు ఎన్నికల కమిషనర్లుగా అనుప్ చంద్రపాండే, అరుణ్ గోయల్ కొనసాగారు. ఫిబ్రవరి 14 నాటికి 65 సంవత్సరాలు పూర్తికావడంతో అనుప్ చంద్రపాండే పదవీ విరమణ చేశారు. అరుణ్ గోయల్ ఇటీవల ఆకస్మికంగా రాజీనామా చేయడంతో ఖాళీలు ఏర్పడ్డాయి. ముగ్గురు సభ్యుల ఎన్నికల కమిషన్‌లో ప్రస్తుతం సీఈసీ రాజీవ్‌కుమార్ మాత్రమే మిగిలారు.

# ఎలక్టోరల్ బాండ్ల కేసుపై అన్ని వివరాలు గడువులోగా వెల్లడిస్తాం

## : రాజీవ్ కుమార్

**న్యూఢిల్లీ:** ఎలక్టోరల్ బాండ్ల కేసుపై ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ స్పందించారు. దీనికి సంబంధించిన అన్ని వివరాలు సుప్రీంకోర్టు గడువులోగా వెల్లడిస్తామని తెలిపారు. ఈ మేరకు మీడియాతో ఆయన అన్నారు. 2024 లోక్‌సభ ఎన్నికలకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా చూస్తామని చెప్పారు. జమ్ముకశ్మీర్‌తో సహా దేశ వ్యాప్తంగా ఉన్న ఓటర్లు 'ప్రజాస్వామ్య పండుగ'లో ఉత్సాహంగా పాల్గోవాలని అభ్యర్థిస్తున్నట్లు సీఈసీ అన్నారు.కాగా, '2024 ఫిబ్రవరి 15, మార్చి 11 నాటి ఆర్డంలో (2017 .880 విషయంలో) ఎస్‌బీఐకి సుప్రీంకోర్టు ఆదేశాలకు



అనుగుణంగా, మార్చి 12న ఎలక్టోరల్ బాండ్ల డేటాను ఎన్నికల సంఘానికి ఎస్‌బీఐ అందించింది' అని ఎన్నికల సంఘం మంగళవారం పోస్ట్ చేసింది.మరోవైపు 2019 నుంచి 2024 వరకు సుమారు 22,217 ఎలక్టోరల్ బాండ్లను జారీ చేసినట్లు ఎస్‌బీఐ తెలిపింది. ఇందులో ఇప్పటికే 22,030 బాండ్లను రిడీమ్ చేసినట్లు వెల్లడించింది. కేంద్ర ఎన్నికల సంఘానికి బాండ్ల డేటాను సమర్పించినట్లు సుప్రీంకోర్టుకు తెలిపింది. ఆ సమాచారాన్ని పెన్‌డ్రైవ్‌లో ఈసీకి అందించినట్లు చెప్పింది. రెండు పీడీఎఫ్ ఫైళ్ల రూపంలో పాస్‌వర్డ్ ప్రొటెక్షన్‌తో కూడా ఇచ్చినట్లు వెల్లడించింది. ఈ మేరకు బుధవారం సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది.అయితే మార్చి 15 సాయంత్రం 5 గంటలలోగా ఎలక్టోరల్ బాండ్ల వివరాలను వెబ్‌సైట్‌లో ఉంచాలని ఎన్నికల కమిషన్‌ను సుప్రీంకోర్టు ఆదేశించింది.

# నిజ్జర్ హత్య కేసులో ఆధారాలు ఏవీ..?

## కెనడాను ప్రశ్నించిన ఫైవ్ ఐస్ భాగస్వామ్య దేశం

**హైదరాబాద్ :**తొమ్మిది నెలల క్రితం కెనడాలో దారుణ హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ హత్య ఘటన భారత్ కెనడా మధ్య దౌత్యపరమైన విభేదాలకు దారి తీసింది. నిజ్జర్ హత్య వెనుక భారత ఏజెంట్ల హస్తం ఉందంటూ స్వయానా కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో తీవ్ర ఆరోపణలు చేశారు. ఇందుకు సంబంధించిన ఆధా రాలు తమ వద్ద ఉన్నాయంటూ నమ్మించారు. ఈ నిఘా సమాచారాన్ని 'ఫైవ్ ఐస్' భాగస్వామ్య దేశాలతో పంచుకున్నట్లు తెలిపింది. అయితే ట్రూడో ఆరోపణలను ఫైవ్ ఐస్ భాగస్వామ్య దేశం న్యూజిలాండ్ తాజాగా కొట్టిపారేసింది. 'ఫైవ్ ఐస్ ఇంటెలిజెన్స్ అలయన్స్' భాగమైనప్పటికీ ట్రూడో ప్రభుత్వం ఎటువంటి సాక్ష్యాలను పంచుకోలేదని స్పష్టం చేసింది. ఈ మేరకు కెనడా ఆరోపణలపై అనుమానం వ్యక్తం చేసింది.ఈ కేసులో నిఘా సమాచార మార్పిడి కోసం 'ఫైవ్ ఐస్' కూటమి ఏర్పాటైన విషయం తెలిసిందే. ఈ కూటమిలో న్యూజిలాండ్, కెనడాతోపాటు అమెరికా, యూకే, ఆస్ట్రేలియా సభ్యదేశాలుగా ఉన్నాయి. ప్రస్తుతం భారత పర్యటనలో ఉన్న న్యూజిలాండ్

### రామగుండం బీ థర్మల్‌లో నిలిచిన విద్యుదుత్పత్తి

**పెద్దపల్లి :** పెద్దపల్లి జిల్లా రామగుండంలోని 62.5మెగావాట్ల సామర్థ్యం కలిగిన రామగుండం బీ థర్మల్ కేంద్రంలో విద్యుదుత్పత్తికి మళ్లీ అంతరాయంకలిగింది. మంగళ వారం సాయంత్రం బాయిలర్ ట్యూబ్ లికేజీగా



గుర్తించిన ఇంజినీర్లు వెంటనే యూనిట్‌లో విద్యుత్‌ను నిలిపివేసి యుద్ధప్రతిపాదికన మరమ్మతులు చేపట్టారు. గురువారం సాయంత్రం వరకు ఉత్పత్తి దశలోకి వచ్చేలా పనులు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ విద్యుత్ కేంద్రం తన 50 ఏళ్ల జీవితకాలం పూర్తి చేసుకోగా, తరుచూ యూనిట్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తుతూ, విద్యు దుత్పత్తికి బ్రేక్ పడుతున్నది. ఇటీవల ప్లాంటులో జరిగిన చిన్న ఫైర్ యాక్సిడెంట్‌తో సాంకేతిక సమస్యలు మరింత పెరిగి, గత నెల రోజుల వ్యవధిలోనే మూడు సార్లు విద్యుదుత్పత్తికి ఆటంకం జరిగింది.

### భక్తితో చోరి.. దేవుడ్ని ప్రార్థించి

#### విగ్రహం దొంగిలించిన వ్యక్తి



**లక్నో:** ఒక వ్యక్తి చాలా భక్తితో దొంగతనానికి పాల్పడ్డాడు. గుడిలోని దేవుడికి ప్రార్థించి అక్కడి విగ్రహాన్ని చోరీ చేశాడు. ఆలయంలోని సీసీటీవీలో రికార్డైన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఉత్తరప్రదేశ్‌లోని మీరట్ జిల్లాలో ఈ సం ఘటన జరిగింది. ఈ నెల 12న అబ్దు ల్లా పూర్ ప్రాంతంలోని శివాలయంలోకి ఒక వ్య క్తి ప్రవేశించాడు. తొలుత చాలా భక్తిభావాన్ని ప్రదర్శించాడు. అక్కడున్న దేవుళ్లకు దండం పెట్టి ప్రార్థించాడు. అంతలో బయటకు వెళ్లి ఎవరైనా వస్తున్నారేమోనని చూశాడు. తిరిగి గుడిలోకి వచ్చాడు. దేవుడి విగ్రహాన్ని ప్లాస్టిక్ కవర్‌లో ఉంచి అక్కడి నుంచి జారు కున్నాడు.కాగా, ఆ గుడిలోని సీసీటీవీలో రి కార్డైన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైర ల్ అయ్యింది. దీంతో పోలీసులు ఈ సంఘటనపై స్పందించారు. ఆ శివాలయంలో రాగితో చేసిన శివలింగంపై ఉన్న నాగదేవత విగ్రహాన్ని దొంగ ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. ఆ వ్యక్తిని గుర్తించి అరెస్ట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు వెల్లడించారు.

### రూ.8400కోట్లతో ఢిల్లీలో మెట్రో

#### విస్తరణ.. కేంద్ర కేబినెట్ ఆమోదం..

**న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలో కొత్తగా రెండు కారి డార్లలో మెట్రో నిర్మాణానికి కేంద్ర కేబి నెట్ ఆమోదముద్ర వేసింది. ఇందుకు రూ.8 400కోట్లు ఖర్చవనున్నది. కేబినెట్ నిర్ణ యాలను కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ మీడియాకు వివరించారు. తొలి కారిడార్ లజ్‌పత్‌నగర్ నుంచి సాకేత్



జీ బ్లాక్ మధ్య.. 8.4 కిలోమీటర్లు ఉంటుందన్నారు. రెండో కారిడార్ ఇంద్రలోక్ నుంచి ఇంద్రప్రస్థ మధ్య 12.4 కిలోమీటర్లు ఉంటుం దన్నా రు.రెండు కారిడార్లలో 2029 మార్చి నాటికి పనులు పూర్తి చేయనున్నట్లు తెలిపారు. లజ్ పత్ నగర్-సాకేత్ మధ్య నిర్మించనున్న మెట్రో బ్లాక్ సిల్వర్, మెజెంటా,
పింక్, వైలె ట్ లైన్లను కలుపుతుందని కేంద్ర మంత్రి తెలి పారు. ఈ మార్గంలో ఎనిమిది స్టేషన్లు ఉం టా యన్నారు. ఇంద్రలోక్-ఇంద్రప్రస్థ మధ్య నిర్మించనున్న 12.377 కిలోమీటర్ల కారి డార్ గ్రీన్‌లైన్ పొడి గించనున్నట్లు అనురాగ్ ఠాకూర్ వివరి ంచారు. ఇక్కడి ఎరుపు, పసు పు, ఎయి ర్‌పోర్ట్ లైన్, మెజెంటా, వైలెట్, బ్లూలైన్‌లోకి మారే అవకాశం ఉంటుందని వివరించారు.

### జగిత్యాల జిల్లాలో రహదారిపై మద్యం వ్యాన్ బోల్తా



**హైదరాబాద్ :** జగిత్యాల జిల్లాలో రహ దారిపై మద్యం వ్యాన్ బోల్తా పడటంతో సుమా రు 50 లక్షల ఆస్తి నష్టం జరిగింది.

# కరుణ్ నాయర్ పోరాటం.. నిలిచిన విదర్భ..
# రసపట్టులో రంజీ ఫైనల్

ముంబై విదర్భ మధ్య ప్రఖ్యాత వాంఖెడే స్టేడియం వేదికగా జరుగుతున్న రంజీ ట్రోఫీ ఫైనల్ రసవత్తరంగా సాగుతోంది. విజయం కోసం ఇరు జట్లూ హెూరాహెూరిగా పోరాడుతున్నాయి. తొలి ఇన్నింగ్స్‌లో విఫలమైన ముంబై రెండో ఇన్నింగ్స్‌లో చెలరేగినట్టుగానే విదర్భ కూడా పోరాడుతోంది. ముంబై నిర్దేశించిన 538 పరుగుల ఛేదనలో విదర్భ.. నాలుగో రోజు 92 ఓవర్లు ఆడి 5 వికెట్లు కోల్పోయి 248 పరుగులు చేసింది. గతంలో టీమిండియాకు ఆడుతూ ట్రిపుల్ సెంచరీ చేసిన కరుణ్ నాయర్.. 220 బంతులాడి 74 రన్స్ చేసి విదర్భను ఆదుకున్నాడు. అతడికి తోడు టాపార్డర్ బ్యాటర్లు రాణించడంతో విదర్భ.. నాలుగో రోజు ముంబై బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొంది. 538 పరుగుల ఛేదనలో భాగంగా నాలుగో రోజు ఓవర్ నైట్ స్కోరు 10/0తో బ్యాటింగ్‌కు వచ్చిన విదర్భ.. తొలి వికెట్‌కు 64 పరుగులు జోడించింది. ఓపెనర్లు అథర్వ తైడే (32), ధ్రువ్ షోరే (28)లు 18.5 ఓవర్ల పాటు నిలబడ్డారు. శామ్స్ ములానీ 19వ ఓవర్లో అథర్వను ఔట్ చేసి ముంబైకి తొలి బ్రేక్ ఇచ్చాడు. ఆ మరుసటి ఓవర్లోనే తనుష్ కొటియాన్.. ధ్రువ్ వికెట్ తీసి విదర్భకు షాకిచ్చాడు. అమన్ మొఖడె (32) ఎక్కువసేపు క్రీజులో నిలువలేకపోయాడు. యశ్ రాథోడ్ (7)ను ముషీర్ ఖాన్ ఔట్ చేశాడు. ఆదుకున్న కరుణ్ నాయర్ %--% అక్షయ్ వాడ్కర్133 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయిన విదర్భను కరుణ్ నాయర్‌తో పాటు కెప్టెన్ అక్షయ్ వాడ్కర్ (91 బంతుల్లో 56 నాటౌట్) ఆదుకున్నాడు. ఈ ఇద్దరూ కలిసి ఐదో వికెట్‌కు 90 పరుగులు జోడించాడు. కరుణ్ నాయర్ తన అనుభవన్నంతా ఉపయోగించి ముంబై బౌలింగ్ దాడిని అడ్డుకున్నాడు. ఈ ఇద్దరూ కుదురుకున్నా నాలుగో రోజు మరో ఐదు ఓవర్లలో ముగుస్తుందనగా ముషీర్ ఖాన్.. విదర్భను మరోసారి దెబ్బతీశాడు. కరుణ్ నాయర్‌ను అతడు పెవిలియన్‌కు పంపాడు. దీంతో విదర్భ ఐదో వికెట్ కోల్పోయింది. ఆఖరి రోజు



ఉత్కంఠ..రంజీ ఫైనల్ చివరి రోజు అయిన రేపు (గురువారం) ముంబైకి విజయానికి ఐదు వికెట్లు అవసరం కాగా విదర్భ గెలుపునకు 290 రన్స్ కావాలి. నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి విదర్భ జట్టులో.. అక్షయ్ వాడ్కర్ (56) తో పాటు హర్ష్ దూబే (11) బ్యాటింగ్ చేస్తున్నారు. ఈ ఇద్దరిమీదే విదర్భ గెలుపు అవకాశాలున్నాయి. వీళ్ల తర్వాత వచ్చేవాళ్లంతా బౌలర్లే. ఈ నేపథ్యంలో మ్యాచ్ ఎలాంటి మలుపులు తిరుగుతుందనేది ఆసక్తికరంగా మారింది.

# ఢిల్లీ క్యాపిటల్స్‌కు భారీ షాక్..
# టోర్నీ మొత్తానికి ఇంగ్లండ్ స్టార్ బ్యాటర్ ఔట్

మరో రెండు వారాల్లో మొదలుకావాల్సి ఉన్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 17వ సీజన్‌కు ముందే ఢిల్లీ క్యాపిటల్స్‌కు భారీ షాక్ తగిలింది. కొద్దిరోజుల క్రితమే ముగిసిన ఐపీఎల్ వేలంలో రూ. 4 కోట్ల ధరతో ఢిల్లీ దక్కించుకున్న ఇంగ్లండ్ యువ క్రికెటర్ హ్యారీ బ్రూక్.. ఈ సీజన్ నుంచి తప్పుకున్నాడు. వ్యక్తిగత కారణాలతో అతడు ఐపీఎల్ 17 నుంచి తప్పుకుంటున్నట్టు తెలుస్తోంది. మార్చి 22 నుంచి మొదలుకాబోయే ఈ లీగ్‌కు దూరమైన రెండో ఇంగ్లీష్ క్రికెటర్ బ్రూక్. రెండ్రోజుల క్రితం కోల్‌కతా నైట్ రైడర్స్ స్టార్ ఓపెనర్ అయిన జేసన్ రాయ్ కూడా వ్యక్తిగత కారణాలతో టోర్నీ నుంచి నిష్క్రమించిన విషయం విదితమే. గడిచిన రెండేండ్లుగా ఇంగ్లండ్ టెస్టులలో ఆడుతున్న బజ్‌బాల్ విధానానికి కరెక్ట్‌గా సూట్ అయిన బ్రూక్ మిడిలార్డర్‌లో కీలక బ్యాటర్. కొద్దిరోజుల క్రితమే ఇంగ్లండ్ జట్టు.. భారత పర్యటనకు రాగా ఈ టూర్‌కు కూడా బ్రూక్ మిస్ అయ్యాడు. సరిగ్గా ఇంగ్లండ్ జట్టు భారత్‌కు రావడానికి కొద్దిరోజుల ముందే అతడు కుటుంబ కారణాలతో ఈ సిరీస్‌కు దూరమైనట్టు ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు (ఈసీబీ) ఒక ప్రకటనలో వెల్లడించిన విషయం తెలిసిందే. ఇంగ్లండ్ టెస్టు సిరీస్ ముగిసినా బ్రూక్ మాత్రం ఐపీఎల్‌కు కూడా దూరమవడం గమనార్హం. గత సీజన్‌లో సన్ రైజర్స్ హైదరాబాద్ రూ. 13.25 కోట్ల భారీ ధరతో కొనుగోలు చేసినా బ్రూక్ దారుణంగా విఫలమయ్యాడు. 2023లో ఎస్‌ఆర్‌హెచ్‌కు ఆడుతూ 190 పరుగులు మాత్రమే చేసిన బ్రూక్‌ను ఆ ఫ్రాంచైజీ వేలానికి



వదిలేసింది. దీంతో వేలంలో ఢిల్లీ క్యాపిటల్స్ అతడిని రూ. 4 కోట్లకు దక్కించుకుంది.

# ప్రపంచ నెంబర్ వన్ టెస్ట్ బౌలర్‌గా రవిచంద్రన్ అశ్విన్..
# ఆరో స్థానంలోకి రోహిత్ శర్మ

ప్రపంచ నెంబర్ వన్ టెస్ట్ బౌలర్‌గా భారత బౌలర్ రవిచంద్రన్ అశ్విన్ నిలిచాడు. ఇటీవల ఇంగ్లండ్‌తో ధర్మశాల వేదికగా జరిగిన టెస్టులో అశ్విన్ తొమ్మిది వికెట్లు కూల్చి నెంబర్ వన్ స్థానానికి చేరాడు. ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్‌ను బుధవారం విడుదల చేసింది. టీమిండియా మరో బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా మూడోస్థానానికి స్థానానికి పడిపోగా.. కుల్దీప్ యాదవ్ ర్యాంక్‌ను మెరుగుపరుచుకున్నాడు. రోహిత్‌శర్మ, యశస్వి జైస్వాల్ సైతం తమ ర్యాంకులను మెరుగ ుపరుచు కున్నారు. మూడోస్థానానికి బూమ్రాధర్మశాలతో ఇంగ్లండ్‌తో జరి గిన టెస్టులో అశ్విన్ తొలి ఇన్నింగ్స్‌లో నాలుగు వికెట్లు, రెండో ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్లు నేలకూల్చాడు. రెండు ఇన్నింగ్స్‌లతో కలిపి అశ్విన్ 128 పరుగులు ఇచ్చి.. తొమ్మిది వికెట్లు తీశాడు. దీంతో టెస్ట్ ర్యాంకింగ్స్‌లో నెంబర్ వన్ బౌలర్‌గా నిలిచాడు. ఇంతకు ముందు ఈ స్థానంలో టీమిండియా బౌలర్ జస్‌ప్రీత్ బూమ్రా కొనసాగాడు. అశ్విన్‌కు 870 పాయింట్లతో అగ్ర స్థానంలో ఉన్నాడు. ఆస్ట్రేలియాకు బౌలర్ జోష్ హేజిల్‌వుడ్ 847 రెండో స్థానంలో, జస్‌ప్రీత్ బుమ్రా మూడో స్థానంలో కొన సాగుతున్నారు. కగిసో రబడ నాలుగు, పాట్ కమిన్స్ ఐదో స్థాన



ంలో నిలిచారు. టాప్-10 బౌలర్లలో రవీంద్ర జడేజా ఏడో స్థానంలో ఉన్నాడు. అదే సమయంలో కుల్దీప్ యాదవ్ టాప్-20లో చోటు దక్కించుకున్నాడు. కుల్దీప్ 15 స్థానాలను మెరుగు పరుచుకొని.. 16వ స్థానంలో నిలిచాడు. టాప్-20 భారత బౌలర్లు నలుగురు ఉన్నారు. ఆరో స్థానంలో రోహిత్ శర్మఇంగ్లండ్‌తో జరిగిన టెస్టులో రోహిత్, యశస్వి జైస్వాల్ మెరిశారు. ధర్మ శాలలో సెంచరీలు చేసిన రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ టెస్ట్ బ్యాట్స్‌మెన్ ర్యాకింగ్స్‌ను మెరుగుపరుకున్నారు. రోహిత్ శర్మ ఐదు స్థానాలు ఎగబాకి ఆరో స్థానానికి చేరాడు. జైస్వాల్ రెండు స్థానాలు మెరుగుపరుచుకొని ఎనిమిదో స్థానంలో నిలిచాడు. విరాట్ కోహ్లీ ర్యాంకు దిగజారింది. ప్రస్తుతం తొమ్మిదవ స్థానంలో కొనసాగుతున్నాడు. రిషబ్ పంత్ సైతం ర్యాంకు దిగజారి.. 15వ స్థానానికి చేరాడు. ధర్మశాల టెస్టులో అద్భుత సెంచరీతో రాణించిన శుభ్‌మన్ గిల్ 21వ ర్యాంక్‌కు చేరుకున్నాడు. ఇక టెస్ట్ నెంబర్ వన్ బ్యాట్స్‌మెన్‌గా న్యూజిలాండ్ ఆటగాడు కేన్ విలియమ్సన్ కొనసాగుతున్నాడు. ఇంగ్లండ్ ఆటగాడు జో రూట్ రెండో స్థానం, పాకిస్థాన్ ఆటగాడు బాబర్ ఆజం మూడో స్థానంలో, న్యూజిలాండ్ క్రికెటర్ డారిల్ మిచెల్ నాలుగో స్థానంలో, ఆస్ట్రేలి యాకు ఆటగాడు స్టీవ్ స్మిత్ ఐదో స్థానంలో ఉన్నా డు. ఆల్ రౌండర్ల జాబితాలో అగ్రస్థానంలో జడేజాటెస్టు ఆల్ రౌండర్ల ర్యాంకింగ్స్‌లో రవీంద్ర జడేజా అగ్ర స్థానంలో కొన సాగుతున్నాడు. అశ్విన్ రెండో స్థానంలో ఉన్నా డు. బంగ్లా దేశ్‌కు చెందిన షకీబ్ అల్ హసన్ మూడో స్థానంలో, ఇంగ్లం డ్‌కు చెందిన రూట్ నాలుగో స్థానంలో ఉన్నారు. వెస్టిం డీస్‌కు చెందిన జాసన్ హెూల్డర్ ఐదో స్థానంలో ఉన్నాడు. అదే సమ యంలో అక్షర్ పటేల్ ఒక స్థానం కోల్పోయి ఆరో స్థానానికి చేరాడు.

# పెర్రీ ఆల్‌రౌండ్ షో.. ముంబైపై బెంగళూరు ఘన విజయం

**న్యూఢిల్లీ:** మహిళల ప్రీమియర్ లీగ్‌లో మ్యాచ్‌లు హెూరాహెూరీగా సాగుతున్నాయి. ఐపీఎల్‌కు ఏ మాత్రం తీసిపోకుండా జరుగుతున్న లీగ్‌లో అమ్మాయిలు అదరగొడుతున్నారు. మంగళవారం జరిగిన మ్యాచ్‌లో బెంగళూరు 7 వికెట్ల తేడాతో ముంబైపై అద్భుత విజయం సాధించింది. దీని ద్వారా లీగ్‌లో తొలిసారి ప్లేఆఫ్ బెర్తు దక్కించుకుంది. ముంబై నిర్దేశించిన 114 పరుగుల లక్ష్యాన్ని బెంగళూరు 15 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి 115 పరుగులు చేసింది. ఎలీస్ పెర్రీ(40 నాటౌట్), రీచా ఘోష్(36 నాటౌట్) బెంగళూరును గెలిపించారు. షబ్నమ్, మాథ్యూస్, బ్రంట్‌కు ఒక్కో వికెట్ దక్కింది. అంతకుముందు పెర్రీ(6/15) ధాటికి ముంబై 19 ఓవర్లలో 113 పరుగులకే కుప్పకూలింది. సంజీవన్ సంజన(30), మాథ్యూస్(26) రాణించగా, మిగతావారు ఘోరంగా విఫలమయ్యారు. మంచి ఫామ్‌మీదున్న కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్(0)



గోల్డెన్ డకౌట్‌గా వెనుదిరిగింది. మిలోనిక్స్, డివైన్, శోభన, శ్రేయాంక ఒక్కో వికెట్ ఖాతాలో వేసుకున్నారు. ఆరు వికెట్లకు తోడు అజేయంగా నిలిచిన పెర్రీకి 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది. పెర్రీ ప్రదర్శన అదుర్స్: ప్లేఆఫ్స్ బెర్తు దక్కించుకోవాలంటే కచ్చితంగా గెలువాల్సిన మ్యాచ్‌లో ఆర్‌సీబీ సమిష్టి ప్రదర్శన కనబరిచింది. టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న కెప్టెన్ స్మృతి మందన నమ్మకాన్ని ఆర్‌సీబీ బౌలర్లు నిలబెట్టారు. ముంబై ఓపెనర్లు మాథ్యూస్, సంజన మెరుగైన శుభారంభాన్ని ఇచ్చారు. డివైన్ వేసిన ఇన్నింగ్స్ ఆరో ఓవర్లో మాథ్యూస్.. పెర్రీకి క్యాచ్ ఇచ్చి వెనుదిరిగింది. దీంతో తొలి వికెట్‌కు 43 పరుగుల భాగస్వామ్యానికి బ్రేక్ పడింది. ఆ తర్వాత 22 పరుగుల తేడాతో సంజన కూడా ఔట్ కావడంతో ముంబై కష్టాలు మొదలయ్యాయి. అప్పటి వరకు కుదురుగానే ముంబై.. పెర్రీ రంగప్రవేశంతో సీన్ పూర్తిగా మారిపోయింది. వచ్చి రావడంతోనే సంజనను పెవిలియన్ పంపిన పెర్రీ.. హర్మన్‌ప్రీత్‌కౌర్(0), అమెలియా కెర్(2), అమన్‌జ్యోత్‌కౌర్(4), పూజ వస్త్రాకర్(6), బ్రంట్(10) వరుస విరామాల్లో పెవిలియన్ పంపి ముంబైని కోలుకోని దెబ్బ కొట్టింది

## సచిన్ రికార్డును బ్రేక్ చేసిన ముషీర్ ఖాన్



ముంబై బ్యాటర్ ముషీర్ ఖాన్ టాప్ ఫామ్‌లో ఉన్నాడు. విదర్భతో జరుగుతున్న ఫైనల్లో అతను 136 రన్స్ చేశాడు. 326 బంతుల్లో 10 ఫోర్లతో అతను సెంచరీ చేశాడు. దీంతో రెండో ఇన్నింగ్స్‌లో ముంబైకి 500 రన్స్ ఆధిక్యం దక్కింది. అయితే రంజీ ట్రోఫీ ఫైనల్లో సెంచరీ కొట్టిన యువ ముంబై బ్యాటర్‌గా ముషీర్ ఖాన్ తన ఖాతాలో ఓ రికార్డు వేసుకున్నాడు. గతంలో ఆ రికార్డు సచిన్ పేరిట ఉంది. ముషీర్ సోదరుడు సర్ఫరాజ్ ఖాన్ ప్రస్తుతం టీమిండియాకు ఆడుతున్న విషయం తెలిసిందే. ముషీర్ ప్రస్తుతం వయసు 19 ఏళ్ల 14 రోజులు. ఇక సచిన్ టెండూల్కర్ 94-95 సీజన్‌లో రెండు సెంచరీలు చేశాడు. అయితే అప్పుడు సచిన్ వయసు 22 ఏళ్లు. ఈ సీజన్‌లో తమిళనాడుతో జరిగిన మ్యాచ్‌లోనూ ముషీర్ కీలక ఇన్నింగ్స్ ఆడాడు.
131 బంతుల్లో అతను 55 రన్స్ చేశాడు. దాంట్లో ఆరు బౌండరీలు ఉన్నాయి. సెమీస్‌లో శార్దూల్ సెంచరీతో ఆక ట్టుకున్నాడు. ముంబైతో జరుగుతున్న ఫైనల్లో ఇవాళ నాలుగవ రోజు ఆటలో విదర్భ వికెట్ నష్ట పోకుండా 51 రన్స్ చేసింది. ఆ జట్టుకు 538 రన్స్ టార్గెట్ ఇచ్చింది ముంబై. అథర్వ తైడే, ధ్రువ్ షోరే ప్రస్తుతం క్రీజ్‌లో ఉన్నారు.

## జైస్వాల్‌కు ఐసీసీ అవార్డు

**దుబాయ్:** భారత యువ క్రికెటర్ యశస్వి జైస్వాల్..ఐసీసీ 'ప్లేయర్ ఆఫ్ ద మంత్' అవార్డును కైవసం చేసుకున్నాడు. ఇటీవల ఇంగ్లండ్‌తో జరిగిన ఐదు టెస్టుల సిరీస్‌లో 712 పరుగులు చేయడం ద్వారా భారత విజయంలో జైస్వాల్ కీలకంగా వ్యవహరించాడు. సిరీస్‌లో రెండు డబుల్ సెంచరీలతో అదరగొట్టిన జైస్వాల్ మూడు అర్ధసెంచరీలు సాధించాడు. ఈ క్రమంలో పలు రికార్డులు కొల్లగొట్టాడు. సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ సరసన జైస్వాల్ నిలిచాడు. తనకు అవార్డు రావడంపై జైస్వాల్ స్పందిస్తూ



'ఐసీసీ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉంది. భవిష్యత్‌లో మరిన్ని అవార్డులు సాధిస్తానన్న నమ్మకం నాకుంది. నా కెరీర్‌లో మరిచిపోలేని సిరీస్ ఇది. సహచరులతో కలిసి సిరీస్ విజయంలో భాగం కావడం గర్వంగా ఉంది' అని అన్నాడు.

## ముషీర్ అదుర్స్ వాంఖడే స్టేడియం వేదికగా



**ముంబై:** వాంఖడే స్టేడియం వేదికగా ముంబై, విదర్భ మధ్య జరుగుతున్న రంజీ ట్రోఫీ టైటిల్ పోరు రసవత్తరంగా సాగుతున్నది. రికార్డు స్థాయిలో 42వ టైటిల్‌పై కన్నేసిన ముంబై ఆ దిశగా అడుగులు ముందుకు వేస్తున్నది. ముంబై నిర్దేశించిన 538 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో విదర్భ మూడో రోజు ఆట ముగిసే సరికి విదర్భ వికెట్ నష్టపోకుండా 10 పరుగులు చేసింది. ఓపెనర్లు అథర్వ (3), ధృవ్‌షోరె(7) క్రీజులో ఉన్నారు. అంతకుముందు ఓవర్‌నైట్ స్కోరు141/2 రెండో ఇన్నింగ్స్‌కు దిగిన ముంబై 418 పరుగులకు ఆలౌటైంది. ఓవర్‌నైట్ బ్యాటర్లు ముషీర్‌ఖాన్ (326 బంతుల్లో 136, 10ఫోర్లు), కెప్టెన్ రహానే (73) రాణించారు. తన స్కోరుకు 15 పరుగులు జత చేసిన రహానే మూడో వికెట్‌గా వెనుదిరుగగా, శ్రేయాస్ అయ్యర్ (95)..ముషీర్‌ఖాన్‌కు జతకలిశాడు. వీరిద్దరు విదర్భ బౌలింగ్‌ను తుత్తునియలు చేస్తూ స్కోరుబోర్డును పరిగెత్తించారు. ముఖ్యంగా మంచి ఫామ్‌మీదున్న ముషీర్..మైదానం నలువైపులా చూడచక్కని షాట్లతో అలరించాడు. ఈ జోడీని విడదీసేందుకు విదర్భ ఎన్ని రకాలుగా ప్రయత్నించినా లాభం లేకపోయింది. 19 ఏండ్ల ముషీర్ అద్భుతమైన పరిణతి కనబరుస్తూ అయ్యర్‌తో కలిసి సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఐదు పరుగుల తేడాతో అయ్యర్ శతకం చేజార్చుకోగా, నాలుగో వికెట్‌కు 168 పరుగుల భాగస్వామ్యానికి బ్రేక్ పడింది. ఆ తర్వాత శమ్స్ ములానీ (50 నాటౌట్) అర్ధసెంచరీతో ముంబై భారీ స్కోరు అందుకుంది. హర్ష్ దూబే(5/144) ఐదు వికెట్లతో విజృంభించాడు. ఈ మ్యాచ్‌కు క్రికెట్ దిగ్గజం సచిన్‌తో పాటు కెప్టెన్ రోహిత్‌శర్మ హాజరయ్యాడు.

## పావనికి కాంస్యం ప్రతిష్మాత్మక
### పారా షూటింగ్ ప్రపంచకప్‌లో
### తెలంగాణ యువ షూటర్




**న్యూఢిల్లీ:** ప్రతిష్మాత్మక పారా షూటింగ్ ప్రపంచకప్‌లో తెలంగాణ యువ షూటర్ బానోత్ పావని కాంస్య పతకంతో మెరిసింది. మంగళవారం జరిగిన ఆర్11 మిక్స్‌డ్ టీమ్ 10మీటర్ల ఎయిర్ రైఫిల్ ఎస్‌హెచ్2 ఈవెంట్‌లో పావని, శ్రీధర్ కాంస్య పతకం కైవసం చేసుకున్నారు. కాంస్య పోరులో భారత్ 17-15 తేడాతో న్యూజిలాండ్‌పై విజయం సాధించింది.
ఇదే విభాగంలో బ్రెజిల్ స్వర్ణం, అమెరికా రజత పతకం గెలుచుకున్నాయి. మరోవైపు మిక్స్‌డ్ 10మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో రుద్రాంశ్ ఖండేల్‌వాల్(364), ఆకాశ్(346), సందీప్(340)తో కూడిన భారత త్రయం పసిడి పతకంతో మెరిసింది. కొరియా, చైనా రజత, కాంస్య పతకాలు సొంతం చేసుకున్నాయి.

## పంత్ ఫిట్ ఐపీఎల్‌కు షమీ, ప్రసిద్ధ్ దూరం



**న్యూఢిల్లీ:** యువ వికెట్‌కీపర్, బ్యాటర్ రిషబ్ పంత్ పూర్తి ఫిట్‌నెస్ సాధించాడు. సరిగ్గా 14 నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ పంత్ పూర్తి ఫిట్‌నెస్ సాధించినట్లు బీసీసీఐ మంగళవారం పేర్కొంది

## ఐబీఎంలో లేటెస్ట్ లేఆఫ్స్ : మార్కెటింగ్, కమ్యూనికేషన్ విభాగాల ఉద్యోగులపై వేటు



**హైదరాబాద్ :**ఐటీ పరిశ్రమలో లేఆఫ్స్ ప్రకంపనలు కొనసాగుతున్నాయి. టెక్ దిగ్గజం ఐబీఎం రెండు విభాగాల్లో పెద్దసంఖ్యలో ఉద్యోగులపై వేటు వేయనుంది. జాబ్ కట్స్‌పై ఇప్పటికే పలు వురు ఉద్యోగులకు కంపెనీ సమాచారం అం దించినట్టు సమాచారం. ఐబీఎం చీఫ్ కమ్యూనికేషన్స్ ఆఫీసర్ జొనాథన్ అదషెక్ ఈ ప్రకటన చేశారని చెబుతున్నారు.లేటెస్ట్ లేఆఫ్స్‌లో కంపెనీ మార్కెటింగ్, కమ్యూనికేషన్ విభాగాల్లోని ఉద్యోగులపై పెను ప్రభావం పడనుంది. కంపెనీని వీడి వెళ్లాలని కోరుకోని వారిని తొలగించడం నిలిపివేసేందుకు కంపెనీని వీడాలనే ఆలోచన ఉన్న వారు స్వచ్ఛందంగా రాజీనామా చేయాలని ఐబీఎం ఇటీవల కోరిన అనంతరం తాజా లేఆఫ్స్ చోటుచే సుకు న్నాయి.ఉద్యోగుల సంఖ్యను కుదించే క్రమంలో ఐబీఎం ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిసింది. ఏఐ టెక్నాలజీస్‌తో దాదాపు 8000 మంది ఉద్యోగులను రీప్లేస్ చేయాలని కంపెనీ గత ఆగస్ట్‌లో కంపెనీ వెల్లడించిన ప్రణాళికలో భాగంగా ఏఐతో నిర్వహణ సామర్ధ్యం పెంపు దిశగా కంపెనీ లేటెస్ట్ లేఆఫ్స్‌కు తెగబడినట్టు భావిస్తున్నారు.

## కొండ దిగుతున్న బంగారం ధర..!



**న్యూఢిల్లీ :** కొద్దిరోజులుగా పరుగులు తీసిన బంగారం ధర మంగళవారం రాత్రి ప్రపంచ మార్కెట్లో దిగివచ్చింది. యూఎస్‌లో ఫిబ్రవరి నెలలో రిటైల్ ద్రవ్యోల్బణం అంచనాలకంటే అధికంగా పెరగడంతో ఔన్సు పుత్తడి ధర ఒక్క సారిగా 20 డాలర్లకుపైగా పడిపోయింది. ఈ ప్రభావంతో దేశీయంగా మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో 10 గ్రాముల బంగారం ధర రూ. 420 మేర క్షీణించి రూ. 65,615 వద్దకు తగ్గింది.ఇదే ట్రెండ్ కొనసాగితే బుధవారం ఇక్కడ స్పాట్ మార్కెట్లో ధర తగ్గే అవకాశం ఉంటుంది. జనవరి నెలలో అమెరికాలో 3.1 శాతం రిటైల్ ద్రవ్యోల్బణం నమోదుకాగా, ఫిబ్రవరిలో ఇది మరింత పెరిగి 3.2 శాతానికి చేరింది.

## సరికొత్త క్రెటా వచ్చేసింది.. దేశీయ ఆటోమొబైల్ దిగ్గజాల్లో ఒకటైన హ్యుందాయ్..




**న్యూఢిల్లీ :** దేశీయ ఆటోమొబైల్ దిగ్గజాల్లో ఒకటైన హ్యుందాయ్..మార్కెట్లోకి మరో నూతన మాడల్‌ను పరిచయం చేసింది. ఇప్పటికే లక్షలాది మంది క్రెటా కస్టమర్లను ఆకట్టుకున్న సంస్థ..తాజాగా నయా మాడల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. క్రెటా ఎన్ లైన్ పేరుతో వి డుదల చేసిన ఈ మాడల్ 1.5 లీటర్ టర్బో జీడీఐ ఇంజిన్, 6 స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్, 7 స్పీడ్ డ్యూయల్ క్లచ్ ట్రాన్స్‌మిషన్‌తో రూపొందించింది. 8.9 సెకండ్లలో 100 కిలోమీటర్ల వేగాన్ని అందుకోనున్న ఈ మాడల్ 160 పీఎస్‌ల శక్తినివ్వనున్నది. 1,482 సీసీ ఇంజిన్ సామర్థ్యంతో రూపొందించిన ఈ మాడల్ లీటర్ పెట్రోల్‌కు 18.2 కిలోమీటర్ల మైలేజీ ఇవ్వనున్నది. పాత మాడల్‌తో పోలిస్తే ఈ నయా క్రెటాను భద్రతకు పెద్దపీట వేసిన సంస్థ..42 స్టాండర్డ్ సెఫ్టీ ఫీచర్స్‌తోపాటు 70 అడ్వాన్స్ ఫీచర్స్‌తో తీర్చిదిద్దింది.ధరలు:1.5 లీటర్ల టీ-జీడీఐ6 ఎంటీ కలిగిన మాడల్ ధర రూ.16,82,300గా నిర్ణయించింది.1.5 లీటర్ల టీ-జీడీఐ7 డీసీటీ మాడల్ విలువ రూ.18,32,300,1.5 లీటర్ల టీ-జీడీఐ 6 ఎంటీ మాడల్ ధర రూ.19,34,300,1.5 లీటర్ల టీ-జీడీఐ 7 డీసీటీ మాడల్ ధరను రూ.20,29,900గా నిర్ణయించింది.

## విస్తరణ బాటలో మానే విదేశీ



**హైదరాబాద్ :** విదేశీ పెట్టుబడిదారులకు రాష్ట్రంలో అనుకూలమైన వాతావరణం ఉన్నదని, ఇక్కడున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని విదేశీ ఇన్వెస్టర్లకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సూచించారు. టీ హబ్‌లో ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి చెందిన మానే గ్రూపు అధ్యక్షులు జీన్ మానేతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఫ్రాన్స్ కేంద్రంగా కార్యాకలాపాలు అందిస్తున్న మానే గ్రూపు ఇప్పటికే రాష్ట్రంలో తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. విస్తరణ కార్యకలాపాల్లో భాగంగా ప్లాంట్ సామర్థ్యాన్ని రెండింతలు పెంచడానికి మరో రూ.200 కోట్ల నిధులను వెచ్చించనున్నట్లు మానే గ్రూపు అధ్యక్షులు జీన్ మానే ఈ సందర్భంగా తెలిపారు. 2003 నుంచి రుచికరమైన తినే పదార్థాలను తయారు చేస్తున్న సంస్థ.. ఇక్కడున్న అవకాశాలను అందిపుచ్చుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆయన ప్రకటించారు.

## 18 నుంచి ఫ్లై91 విమాన సేవలు




**గోవా :** ప్రాంతీయ విమానయాన సంస్థ ఫ్లై91..ఈ నెల 18 నుంచి తన విమాన సేవలు ప్రారంభించబోతున్నట్లు మంగళవారం ప్రకటించింది. గోవాకు చెందిన ఈ విమానయాన సంస్థ ఇప్పటికే 70 సీట్ల సామర్థ్యం కలిగిన ఏటీఆర్ 72-600 ఎయిర్‌క్రాఫ్ట్‌ను లీజుకు తీసుకున్నట్లు, వచ్చే ఐదేండ్లలో 50 నగరాలకు సర్వీసులు అందించాలనుకుంటున్నట్లు కంపెనీ ఎండీ, సీఈవో మనోజ్ చాకో తెలిపారు. వచ్చే సోమవారం నుంచి గోవా టూ బెంగళూరు, హైదరాబాద్‌కు విమాన సర్వీసులు ప్రారంభిస్తున్నట్లు, తర్వాత దశలో మిగతా నగరాలకు విస్తరించనున్నట్లు ఆయన ప్రకటించారు. అలాగే వచ్చే నెల నుంచి లక్షద్వీప్‌కు కూడా సర్వీసులు అందుబాటులోకి తీసుకురానున్నట్లు చెప్పారు.

# పేటీఎం ఫాస్టాగ్ యూజర్లకు అడ్వైజరీ..! ఇంతకు ఏం చెప్పిందంటే..?

**హైదరాబాద్ :**పేటీఎం ఫాస్టాగ్ యూజర్లకు నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా కీలక సూచనలు చేసింది. ప్రస్తుతం పేటీఎం ఫాస్టాగ్ వాడుతున్న వారంతా కొత్త ఫాస్టాగ్ తీసుకోవాలని బుధవారం ఓ ప్రకటనలో కోరింది. టోల్‌ప్లాజాల వద్ద రద్దీని నివారించేందుకు, ప్రయాణం సులభతరం చేసేందుకు ఈ నెల 15లోగా ఏదైనా బ్యాంకు నుంచి కొత్తగా ఫాస్టాగ్ తీసుకోవాలని చెప్పింది. పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ ఆర్‌బీఐ ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. రెగ్యులేటరీ నిబంధనలు ఉల్లంఘనల నేపథ్యంలో పేటీఎం పేమెంట్స్‌పై ఆర్‌బీఐ చర్యలు చేపట్టింది. ఈ నెల 15 తర్వాత అన్ని క్రెడిట్ లావాదేవీలు, డిపాజిట్లను నిలిపివేయాలని చెప్పింది.ఆర్‌బీఐ ఆంక్షల నేపథ్యంలో నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా ఫాస్టాగ్ అధీకృత బ్యాంకుల జాబితా నుంచి పేటీఎం పేమెంట్స్ బ్యాంకును తొలగించిన విషయం విధితమే. పేటీఎం పేమెంట్స్ బ్యాంక్‌కు సంబంధించిన ఆంక్షల నేపథ్యంలో రిజర్వ్ బ్యాంక్ మార్గదర్శకాల మేరకు మార్చి 15 తర్వాత పేటీఎం ఫాస్టాగ్ వినియోగదారులు రీఛార్జ్ చేసేందుకు అవకాశం లేదని తెలిపింది. గడువు తర్వాత కూడా వినియోగదారులు టోల్ చెల్లించడానికి ఇప్పటికే ఉన్న బ్యాలెన్స్‌ను ఉపయోగించుకోవచ్చని పేర్కొంది. ఇప్పటికే అధీకృత బ్యాంకుల జాబితాను విడుదల చేసింది.ఇందులో ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంక్, అలహాబాద్ బ్యాంక్, ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, బంధన్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, కెనరా బ్యాంక్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, కాస్మోస్ బ్యాంక్, డోంబివాలి నగరి సహకారి బ్యాంక్, ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, ఫెడరల్ బ్యాంక్, ఫినో పేమెంట్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, ఐడీబీఐ బ్యాంక్, ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్, ఇండియన్ బ్యాంక్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, ఇండస్‌ఇండ్ బ్యాంక్,




జమ్మూ అండ్ కశ్మీర్ బ్యాంక్, కర్ణాటక బ్యాంక్, కరూర్ వైశ్య బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్, లిక్విక్ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్, నాగ్‌పూర్ నాగ్‌పూర్ కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, పంజాబ్ మహారాష్ట్ర బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, సరస్వత్ బ్యాంక్, సౌత్ ఇండియన్ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సిండికేట్ బ్యాంక్, జల్గావ్ పీపుల్స్ కో-ఆప్ బ్యాంక్, త్రిసూర్ డిస్ట్రిక్ట్ కో-ఆప్ బ్యాంక్, యూకో బ్యాంక్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎస్ బ్యాంక్ ఉన్నాయి.

# అమ్మకాలతో ఒత్తిడి.. భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు.. రూ.13లక్షల కోట్లు ఆవిరి

**హైదరాబాద్ :** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం భారీ నష్టాల్లో ముగిశాయి. అమ్మకాల ఒత్తిడితో స్టాక్ మార్కెట్లు కుదేలయ్యాలయ్యాయి. సెన్సెక్ 72వేల పాయింట్లకు దిగజారి.. నిఫ్టీ 22వేలకు పతనమైంది. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ బుధవారం లాభాలతో 73,993.40 పాయింట్ల వద్ద మొదలైంది. సూచీలు గరిష్ఠ స్థాయిలో కొనుసాగుతుండడంతో మదుపరులు అమ్మకాలకు దిగారు. దాంతో సూచీలు ఒక్కసారిగా ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ప్రారంభంలో 74,052.75 పాయింట్లకు పెరగ్గా.. ఇంట్రాడేలో 72,515.71 పాయింట్ల కనిష్ఠానికి చేరింది. చివరకు 906.07 పాయింట్ల నష్టంతో 72,761.89 వద్దకు పడిపోయింది.నిఫ్టీ సైతం 338 పాయింట్లు పతనమై.. 21,997.70 పాయింట్ల వద్ద దిగజారింది. ట్రేడింగ్‌లో దాదాపు 290 షేర్లు పురోగమించగా.. 3,202 షేర్లు పతనమయ్యాయి. 38 షేర్లు మారలేదు. నిఫ్టీలో అత్యధికంగా వాటిలో అదానీ ఎంటర్‌ప్రైజెస్, కోల్ ఇండియా, అదానీ పోర్ట్స్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, ఎన్‌టీపీసీ నష్టపోయాయి. ఐటీసీ, అల్ట్రాటెక్ సిమెంట్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ లాబ ్పడ్డాయి. రియాల్టీ, మీడియా, పీఎస్‌యూ బ్యాంక్, టెలికాం, పవర్, ఆయిల్ అండ్ గ్యాస్, మెటల్స్ 4-6 శాతం పతనంకావడంతో అన్ని ఇతర రంగాల సూచీలు నష్టాల్లో ముగిశాయి. బీఎస్ఈలో మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు 4-5 శాతం పడిపోయాయి. మదుపర్ల సంపదగా భావించే లిస్టెడ్ కంపెనీల మార్కెట్ విలువమొత్తం ఆవిరైంది.



# ప్రపంచంలో తొలి ఏఐ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ డెవిన్ గ్రాండ్ ఎంట్రీ

**హైదరాబాద్ :** జస్ట్ సింగిల్ ప్రాంప్ట్‌తో కోడ్స్ రాయడం, వెబ్‌సైట్స్ క్రియేట్ చేయడం, సాఫ్ట్‌వేర్ రూపొందించడం వంటి నైపుణ్యాలతో కూడిన ప్రపంచంలోనే తొలి ఏఐ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ డెవిన్‌ను టెక్ కంపెనీ కాగ్నిషన్ ప్రవేశపెట్టింది. మీరు ఏం అడిగితే అది చేసేయగల సామర్ధ్యం డెవిన్‌కు సొంతం. అయితే ఈ ఏఐ టూల్ మానవ ఇంజనీర్లను రీప్లేస్ చేసే ఉద్దేశంతో రాలేదని, హ్యూమన్ ఇంజనీర్లతో కలిసి పనిచేసే విధంగా డిజైన్ చేయబడిందని కాగ్నిషన్ చెబుతోంది.ఈరోజు తాము డెవిన్‌ను ప్రవేశపెడుతుండటం పట్ల చాలా ఉత్సుకతతో ఉన్నామని, ఈ టూల్ ప్రముఖ ఏఐ కంపెనీల ప్రాక్టికల్ ఇంజనీరింగ్ ఇంటర్వ్యూలను విజయవంతంగా పూర్తిచేసిందని కంపెనీ తెలిపింది. ఇది తన కోడ్ ఎడిటర్, వెబ్ బ్రౌజర్, షెల్ ద్వారా ఇంజనీరింగ్ టాస్క్‌లను స్వయంగా చక్కదిద్దుతుందని కాగ్నిషన్ ఎక్స్ వేదికగా వెల్లడించింది. ముందస్తుగా ఆలోచించడం, సంక్లిష్ట టాస్క్‌లను ప్లాన్ చేయడంలో అద్భుతమైన సామర్ధ్యం డెవిన్ కలిగిఉంది.ఇది వేలాది నిర్ణయాలు తీసుకోగలగడంతో పాటు అది చేసే తప్పుల నుండి నేర్చుకోగలుగుతుంది. అదేమాదిరిగా కాలక్రమేణా మెరుగుపడుతుందని కాగ్నిషన్ చెప్పుకొచ్చింది. ఆపై హ్యూమన్ ఇంజనీర్‌కు అవసరమైన కోడ్ ఎడిటర్, బ్రౌజర్ వంటి అన్ని టూల్స్‌నూ ఇది కలిగిఉంది. ఎస్‌డబ్ల్యూఈ-బెంచ్ కోడింగ్ బెంచ్‌మార్క్‌పై సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్ టాస్క్‌లను చక్కదిద్దేందుకు డెవిన్ అద్భుతమైన, అత్యాధునిక సొల్యూషన్‌గా ముందుకొచ్చింది. సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్ ప్రాబ్లమ్స్‌కు సంబంధించిన



స్టాండర్డ్ సెట్‌కు ఇతర సొల్యూషన్స్‌తో పోలిస్తే ఈ టూల్ అద్భుతంగా పనిచేసినట్టు పేర్కొంది.

# లాభాల్లో మొదలైన స్టాక్ మార్కెట్స్.. గ్లోబల్ మార్కెట్ల పాజిటివ్ ట్రెండ్ ఎఫెక్ట్

**న్యూఢిల్లీ :** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు బుధవారం లాభాలతో ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాలు సూచీలకు దన్నుగా నిలుస్తున్నాయి. ఉదయం 10.30 గంటలకు సెన్సెక్స్ 100 పాయింట్లకుపైగా లాభంతో 73,800 దరిదాపుల్లో ట్రేడవుతోంది. నిఫ్టీ 30 పాయింట్లకుపైగా లాభంతో 22,360 దగ్గర కొనసాగుతోంది.సెన్సెక్స్-30 సూచీలో టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, విప్రో, మారుతీ, సన్‌ఫార్మా, ఎల్ అండ్ టీ, టాటా మోటార్స్, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు లాభాల్లో కొనసాగుతున్నాయి. ఐటీసీ, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌యూఎల్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఎన్‌టీపీసీ, బజాజ్ ఫిన్‌సర్వ్, ఎస్‌బీఐ, నెస్లే ఇండియా, పవర్‌గ్రిడ్, అల్ట్రాటెక్ సిమెంట్ షేర్లు నష్టాల్లో కొనసాగుతున్నాయి.జేజీ కెమికల్స్ షేర్లు నేడు స్టాక్ ఎక్స్ఛేంజీల్లో లిస్ట్ కానున్నాయి. ఈరోజు రాత్రి అమెరికాలో ద్రవ్యోల్బణ గణాంకాలు వెలువ డనున్నాయి. ఈ నేపథ్యంలో మదుపర్లు దానిపై దృష్టి సారించే అవకాశం ఉంది. మరోవైపు దేశీయంగా ఫిబ్రవరిలో రిటైల్ ద్రవ్యోల్బణం 4 నెలల కనిష్ఠమైన 5.09 శాతానికి చేరింది.







## ఓటీటీలోకి రాబోతున్న వాజ్‌పేయి బయోపిక్.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే.?




బాలీవుడ్ సీనియర్ నటుడు మీర్జాపూర్ ఫేమ్ పంకజ్ త్రిపాఠి ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం 'మై అటల్ హూ'. భారత మాజీ ప్రధాని, దివంగత అటల్ బిహారీ వాజ్‌పేయి జీవిత చరిత్ర ఆధారంగా ఈ సినిమారాగా జనవరి 19న ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయం అందుకుంది. ఇక థియేటర్ ప్రేక్షకులను అల రించిన ఈ చిత్రం ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమైంది.ప్రముఖ ఓటీటీ వేదిక జీ5లో మార్చి 14వ తేదీ నుంచి ఈ సినిమా అందుబాటులోకి రానుంది. ఈ విషయాన్ని జీ5 ఎక్స్ వేదికగా ప్రకటించింది. ఇక ఈ సినిమాకు రవి జాదవ్ దర్శకత్వం వహించగా.. వినోద్ భానుశాలి, సందీప్ సంయుక్తంగా నిర్మించారు.

## 'బుట్టబోమ్మ' పాటకు డ్యాన్స్ చేసిన హాలీవుడ్ సింగర్ ఎడ్ షీరన్



2020లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకుంది. అయితే ఈ సినిమాలోని సాంగ్స్ ఎంత పెద్ద హిట్ అయ్యాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ముఖ్యంగా బుట్టబోమ్మ, రాములో రాములా పాటలకైతే లాక్‌డౌన్‌లో జనాలు రీల్స్ చేసి వదిలారు. ఇక బుట్టబోమ్మ పాటకు ఆస్ట్రేలియా క్రికెటర్ డేవిడ్ వార్నర్ కూడా స్టెప్పులేసిన విషయం తెలిసిందే. ఈ వీడియోపై అల్లు అర్జున్ కూడా స్పందించాడు.అయితే తాజాగా బుట్టబోమ్మ పాటకు హాలీవుడ్ ఫేమస్ సింగర్ 'ఎడ్ షీరన్' డ్యాన్స్ చేశాడు. ఈ పాట పాడిన బాలీవుడ్ సింగర్ అర్మాన్ మాలిక్, 'ఎడ్ షీరన్' ఒక పార్టీలో కలువగా.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న టాలీవుడ్ హీరో విశ్వక్ సేన్



కలియుగ దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని టాలీవుడ్ నటుడు విశ్వక్ సేన్, తన గామి చిత్రయూనిట్‌తో దర్శించుకున్నారు. బుధవారం ఉదయం తిరుమల చేరుకున్న విశ్వక్ సేన్, చాందిని చౌదరి ఇతర యూనిట్ సభ్యులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గామి చిత్రయూనిట్‌కి అర్చకులు ఆశీర్వాదం అందించి.. స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. అంతకుముందు ఆలయ అధికారులు వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.విశ్వక్ సేన్, చాందిని చౌదరి ప్రధాన పాత్రల్లో వచ్చిన తాజా చిత్రం గామి. సోషియో ఫాంటసీగా వచ్చిన ఈ చిత్రం మార్చి 08న ప్రేక్షకుల ముందుకు వచ్చి పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతుంది. విద్యాధర్ కాగిత ఈ సినిమాకు దర్శకత్వం వహించాడు. వీ సెల్యూలాయిడ్ సమర్పణలో కార్తీక్ శబరీష్ ఈ చిత్రాన్ని నిర్మించగా.

## వివాహ బంధంలోకి అడుగుపెట్టిన పవన్ కళ్యాణ్ హీరోయిన్



బాలీవుడ్ నటి మీరా చోప్రా వివాహ బంధంలోకి అడుగుపెట్టింది. ముంబైకి చెందిన రక్షిత్ అనే ప్రముఖ వ్యాపారవేత్తతో మీరా మంగళవారం ఏడడుగులు వేసింది. రాజస్థాన్‌లోని ఓ రిసార్ట్‌లో వీరి పెళ్లి జరుగగా మీరా చోప్రా తన వివాహ ఫోటో లను ఇన్‌స్టాగ్రామ్ వేదికగా పంచుకుంది. ఇక ఇరు కుటుంబాల సభ్యులు, సన్నిహితుల సమక్షంలో ఈ పెళ్లి వేడుక గ్రాండ్?గా జరిగింది. ప్రియాంక చోప్రా, పరిణితి చోప్రా.. మీరాకు కజిన్లు. చోప్రా కుటుంబ సభ్యులు కూడా ఈ వివాహానికి హాజరయ్యారు. అయితే ఈ పెళ్లికి ప్రియాంక చోప్రా రాలేదు.పవన్ కళ్యాణ్ 'బంగారం' సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది మీరా చోప్రా. ఆ తర్వాత 'వానస, మారో', 'గ్రీకు వీరుడు' వంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరైంది. ఇక చాలా కాలంగా సినిమాలకు దూరంగా ఉంటున్న మీరా ప్రస్తుతం సఫేద్ అనే సినిమాలో నటిస్తుంది. ఈ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది.

## సినీ పరిశ్రమలో 25 ఏళ్లు పూర్తి .. ఇళయరాజా ఆశీస్సులు తీసుకున్న దేవిశ్రీప్రసాద్



టాలీవుడ్ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ దేవిశ్రీప్రసాద్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. తన సంగీతంతో తెలుగు కుర్రకారును ఒక ఊపు ఊపాడు. దేవి సినిమాతో మొదలైన ఇతడి ప్రయాణం నీ కోసం, ఆనందం, ఖడ్గం, బొమ్మరిల్లు, నువ్వొస్తానంటే నేనొద్దంటానా, మన్మథుడు, ఆర్య , పుష్ప, వాల్తేరు వీరయ్య లాంటి ఎన్నో బ్లాక్‌బస్టర్ సినిమాలతో ముందుకుసాగుతుంది.అయితే సంగీత దర్శ కుడిగా ఎంట్రీ ఇచ్చి మంగళవారంతో 25 ఏండ్లు పూర్తి చేసుకున్నాడు. ఈ సందర్భంగా తనకు సంగీత గురువైనా మ్యూజిక్ మ్యాస్ట్రో ఇళయరాజా ఆశీస్సులు తీసుకున్నాడు. ఈ విషయాన్ని దేవిశ్రీ సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం దేవిశ్రీ పుష్ప 2 సినిమాతో పాటు తమిళంలో రత్తం సినిమా చేస్తున్నాడు.

## విక్రమ్ తనయుడితో రొమాన్స్ చేయనున్న అనుపమ



మలయాళీ భామ అనుపమ పరమేశ్వరన్ ప్రస్తుతం వరుస సినిమాలతో దూసుకుపోతున్న విషయం తెలిసిందే రీసెంట్‌గా ఈగల్ సినిమాలో మెరిసిన ఈ భామ టిల్లు 2తో సందడి చేయనుంది. అయితే అనుపమ తాజాగా ఒక తమిళ సినిమా ఓకే చేసింది. గతేడాది మామన్నన్ సినిమాతో సూపర్ హిట్ అందుకున్న తమిళ దర్శకుడు మారి సెల్వరాజ్‌తో తన నెక్స్ట్ ప్రాజెక్ట్ చేయబోతుంది. ఇక ఈ సినిమాలో తమిళ స్టార్ హీరో చియాన్ విక్రమ్ తనయుడు ధృవ్ విక్రమ్ హీరోగా నటిస్తున్నాడు.స్పోర్ట్స్ డ్రామాలో ఈ సినిమా రాబోతుండగా.. అప్లాస్ ఎంటర్టైన్మెంట్స్, నీలం స్టూడియోస్ సంయుక్తంగా ఈ సినిమాని తెరకెక్కిస్తున్నాయి. స్పోర్ట్స్ డ్రామాలో మొదటిసారి అనుపమ నటిస్తుండటంతో ఈ సినిమాపై ఆసక్తి నెలకొంది. మరి ఈ సినిమాని కేవలం తమిళ్ లోనే రిలీజ్ చేస్తారా? లేక తెలుగులో కూడా రిలీజ్ చేస్తారా చూడాలి.

## సాంకేతిక సంచలనం వార్ 2



సాంకేతికత ఏ స్థాయికి చేరిందంటే.. హీరోలు లేకుండానే హీరోలకు సంబంధించిన సీన్స్ తీస్తున్నారు. ఒకట్రెండు సీన్స్ కాదు.. ఏకంగా షెడ్యూల్సే చేస్తున్నారు. ప్రస్తు తం యష్‌రాజ్ ఫిల్మ్స్ నిర్మిస్తున్న సినిమా 'వార్-2'. ఇందులో హృతిక్‌రోషన్, ఎన్టీయార్ కలిసి నటిస్తున్న విషయం తెలిసిందే. ఇటీవలే హృతిక్ షూటింగ్‌లో అడుగుపెట్టారు. షూటింగ్ మొత్తం స్టూడియోలోనే గ్రీన్‌మ్యాట్‌లో తీస్తున్నారు దర్శకుడు అయాన్ ముఖర్జీ.



## 21 రోజుల షూటింగ్ ఫుటేజ్ పోయింది.. 'లాల్ సలాం' డిజాస్టర్‌పై ఐశ్వర్యా రజినీకాంత్



తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ ప్రధాన పాత్రలో వచ్చిన తాజా చిత్రం లాల్‌సలామ్ . ఈ మూవీలో విష్ణు విశాల్, విక్రాంత్ ప్రధాన పాత్రల్లో నటించారు. ఫిబ్రవరి 9న భారీ అంచనాలతో విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ డిజాస్టర్‌గా నిలిచింది. అయితే ఈ సినిమా ఫెయిల్యూర్‌కు కారణం రజినీకాంతే అని ఐశ్వర్య రజినీకాంత్ అని ప్రకటించిన విషయం తెలిసిందే. రజనీకాంత్ స్టార్‌డమ్‌ను దృష్టిలో పెట్టుకొని ఆయన ప్రజెంటేషన్‌కు సంబంధించి స్క్రిప్ట్‌లో కొన్ని మార్పుచేర్పులు చేసి.. కమర్షియల్ ఎలిమెంట్స్‌ను యాడ్ చేశాం. ఈ మార్పులు సినిమా పరాజయానికి కారణమయ్యాయి. అని ఐశ్వర్య తెలిపింది. అయితే తాజాగా ఈ మూవీ పరాజయానికి సంబంధించి మరో విషయాన్ని పంచుకుంది.ఈ మూవీ ఫస్ట్ ఆఫ్‌కు సంబంధించి 21 రోజుల ఫుటేజ్ కోల్పోయినట్లు ఐశ్వర్య తాజాగా వెల్లడించింది. క్రికెట్‌కు సంబంధించిన సన్నివేశాలను 20 కెమెరాలతో నిజమైన మ్యాచ్‌లా షూట్ చేశాం. మా దురదృష్టం కొద్ది అది పోగొట్టుకున్నాం. మాకు ఏం చేయాలో అర్థంకాలేదు. అప్పటికి విష్ణు విశాల్, నాన్న (రజనీకాంత్) సహా మరికొంతమంది నటులు వేరే సినిమాల కోసం గెటప్‌లు మార్చుకున్నారు. అందుకే రీ షూట్ చేయలేకపోయాం. చివరికి మిగిలి ఉన్న దానితో సినిమాను ఎడిట్ చేశాం' ఈ ప్రభావం సినిమాపై గట్టిగా పడిందంటూ ఐశ్వర్య చెప్పుకోచ్చింది.


## తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్న రజనీకాంత్ కుమార్తెలు



**తిరుమల :** తిరుమల వేంకటేశ్వరస్వామిని రజనీకాంత్ కుమార్తెలు ఐశ్వర్య, సౌందర్య బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా టీటీడీ ఆలయ అధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాటు చేశారు.

వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో వీరు స్వామివారి సేవలో పాల్గొని గర్భాలయంలో మొక్కులు చెల్లించుకున్నారు. అనం తరం వారికి రంగనాయ కుల మండపంలో పండి తులు ఆశీర్వచనం చేసి తీర్థప్ర సాదాల ను అంద జేశారు అదేవిధంగా టాలీవుడ్ నటుడు విశ్వక్ సేన్, గామి చిత్ర యూనిట్‌తో బుధ వారం ఉద యం దర్శించుకున్నారు. తిరు మల చేరు కున్న విశ్వక్ సేన్, నటి చాందిని చౌదరి, ఇతర యూనిట్ సభ్యు లు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. విశ్వక్ సేన్, చాందిని చౌదరి ప్రధాన పాత్రల్లో వచ్చిన తాజా చిత్రం గామి. సోషియో ఫాంటసీగా వచ్చిన ఈ చిత్రం మార్చి 08న ప్రేక్షకుల ముందుకు వచ్చి పాజి టివ్ టాక్‌తో దూసు కుపో తుంది.విద్యాధర్ కాగిత ఈ సినిమాకు దర్శకత్వం వహించాడు. వీ సెల్యూలాయిడ్ సమర్పణలో కార్తీక్ శబరీష్ ఈ చిత్రాన్ని నిర్మించగా, ఎంజీ అభినయ, మహ్మద్ సమద్, దయానంద్ రెడ్డి, హారికా తదితరులు ఈ సినిమాలో ప్రధాన పోషించారు.

## ఆ ప్రొడ్యూసర్ ఎవరో చెప్పిన షారన్ స్టోన్



లాస్ ఏంజిల్స్: హాలీవుడ్ తార షారన్ స్టోన్ ఒకప్పుడు ఫేమస్. ఆమె నటించిన బేసిక్ ఇన్‌స్టింక్ ఓ సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఆ మూవీలో ఉన్న శృంగార సన్నివేశాలు అప్పట్లో పెద్ద ట్రెండ్ సెట్ చేశాయి. అయితే ఓ ప్రొడ్యూసర్ తనను వేధించిన విషయాన్ని ఆమె గతంలో ఓ సారి గుర్తి చేసింది. ఇప్పుడు ఆ ప్రొడ్యూసర్ ఎవరన్న విషయాన్ని ఆమె చెప్పేసింది. ఓ చిత్రంలో తనతో పాటు నటిస్తున్న బిల్లీ బాల్డ్‌విన్‌తో శృంగారంలో పాల్గొనాలని ప్రొడ్యూసర్ రాబర్ట్ ఈవెన్స్ తనను బలవంత పెట్టినట్లు షారన్ గుర్తు చేశారు. స్పాటిఫ్స్ లూయిస్ థిరాక్స్ పాడ్‌కాస్ట్‌లో ఆమె మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్ల డించారు.గాడ్‌ఫాదర్ ఫిల్మ్ ప్రొడ్యూసర్ ఓసారి తనను ఆఫీసుకు రమ్మనాన్నడని, షూటింగ్ మధ్య లో ఆ ప్రొడ్యూసర్ మాట్లాడుతూ.. బిల్లీ బాల్డ్‌వి న్‌తో చనువుగా ఉంటే, సినీ సన్నివేశాలు మరింత రసవత్తరంగా వస్తాయని చెప్పినట్లు షారన్ పేర్కొ న్నది. 1993లో రిలీజైన థ్రిల్లర్ సినిమా షూట్ స మయంలో ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. నటుడు బిల్లీ బాల్డ్‌వన్‌తో శృంగారంలో పాల్గొనాలని, ఎందుకంటే అప్పుడు హీరోతో నటి స్తున్న సమయంలో సీన్‌ను పండించవచ్చు అన్న అభిప్రాయాన్ని ఆ ప్రొడ్యూసర్ వ్యక్తం చేసినట్లు షారన్ తెలిపింది.

Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Fiat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Edil Kapra, Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35658720, RNI Reg NO: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written